వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 8, డిసెంబర్, 2022 16 పేజీలు


## దేహదారుఢ్య పరీక్షలకు పటిష్ట ఏర్పాటు



వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

16లో..

## అధికారికి అడ్డు లేదు...

# ఆగడాలకు అంతులేదు

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: పంచాయితీరాజ్ శాఖ చెన్నారావుపేట సబ్ డివిజన్ డీఈ వరికుప్పల అజయ్ ఉన్నతాధికారి కమీషన్ల కోసం చేతికి మట్టి అంటకుండా ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తన పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల కోసం బిల్లులు చెల్లించడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఫోన్ పే, గుగుల్ పే ద్వారా చెల్లింపులు చేయించుకుంటున్నారు. ప్రతి పనిలో కమీషన్ వస్తేనే బిల్లులు ఫైళ్లకు మోక్షం లభిస్తుంది.

- ఫోన్‌పే ద్వారా చెల్లింపులు..
- టాస్క్‌ఫోర్సు, ఏసీబికి చిక్కకుండా కమీషన్ల వేట
- చెల్లింపుల్లో జాప్యం అయితే... బిల్లులు రావు...
- కాంట్రాక్టర్లకు చుక్కలు చూపిస్తున్న డీఈ




# త్వరలో మానుకోటకు సిఎం

### మెడికల్ కళాశాల, కలెక్టరేట్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం

### రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



13లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: త్వరలో మహబూబాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి కేసిఆర్ రానున్న నేపధ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కార్యాలయాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సిఎం చేతుల మీదుగా మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కళాశాల ప్రారంభించబోతున్నామని, ఇప్పటికే మెడికల్ కళాశాలలో 100 ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల్లో భక్తిభావం పెరగాలి..



10లో..

పాలకుర్తి, ప్రభాతవార్త : ప్రజల్లో భక్తిభావం పెరగాలని ప్రపంచ ప్రసిద్ధి చెందిన గొప్ప సేవాసంస్థ ప్రజల్లో దైవచింతన పెంపొందించే భక్తి సంస్థ ఇస్కాన్ ఆధ్వర్యంలో పాలకుర్తి పవిత్ర క్షేత్రంలో త్వరలో నిత్యాన్నదానం జరగనుందని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శ్రీరామ్ విజయోత్సవ యాత్ర బుధవారం పాలకుర్తికి చేరుకోవడంతో శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి దగ్గర ఈ యాత్రను మంత్రి దయాకర్‌రావు ప్రారంభించి

ఆలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు శోభాయాత్ర లో పాల్గొన్నారు. సేవలకోసం సన్నూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర పది ఎకరాల భూమి ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మొదట పాలకుర్తి, తరువాత తొర్రూరులో ఈ నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేయనున్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఇక్కడ చాలా ఇండ్లుపోయినా సహకరించారని తెలిపారు.

## విజ్ఞాన శాస్త్ర ఫలాలు

# క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందాలి



7లో..

ములుగు, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ములుగు గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో వైజ్ఞానిక, సాంకేతిక వెలుగులు అందించడానికి జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, ఇట్టి విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అన్నారు.

# చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## వరంగల్ ఎసిపి కలకోట గిరికుమార్

**వరంగల్ క్రై ప్రబాతవార్త డిసెంబర్ 07:**
వరంగల్ డివిజన్ మిల్స్ కాలని పరిదిలో ఈ నెల 25న చోరీకి పాల్పడిన కాపు కాపువాడ రంగశాయి పేటకు చెందిన అడుప శరత్(24) మున్నూరు కాపును మిల్స్ కాలని ఇన్స్ పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఆద్వర్యంలో అరెస్ట్ చేశారు. నిందుతుని నుండి రెండు లక్షల విలువ చేసే బంగారంను స్వాదీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి బుదవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ ఎసిపి కలకోట గిరికుమార్ మాట్లాడుతూ నిందుతుడు రంగసాయి పేటలోని తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఇంటి ఆవరణలో ఉన్న తాళం చెవితో తాళంతీసి బీరువాలో ఉన్న బంగారాన్ని దొంగలించాడు. నిందుతునిపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా, నేర చరిత్రపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. నగరంలో ఎవరైనా ప్రయానాలు చేయాల్సి వస్తే ఇండ్లకు తాళం వేసి కనబడే



విధంగా తాళాలు పెట్టకూడదని. జాగ్రత్తగా భద్రపరుచు కోవాలని సూచించారు. ఒక వేల ఎక్కువ రోజులు వెల్లాల్సి వస్తే ఇరుగు పోరుగు వారికి చెప్పాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. నైట్ ఆఫీసర్స్ రౌండ్ వేసి నిఘా పెట్టే అవకాశం ఉంటుందని పోలీసుల సేవలు వినియోగంచు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో క్రైం విభాగం, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులపై చర్యలు తీసుకోవాలి



**కొత్తగూడెం మున్సిపాలిటీ,- ప్రభాతవార్త:**
పట్టణంలోని రైతుబజార్ వద్ద శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట ఈ నెల 10,11, 12, 13 తేదీల్లో ముహుర్తం నిర్వహించగా యాగశాల కోసం ఏర్పాట్లు చేస్తుండగా కొంత మంది అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకలు తలారి అశోక్ ఆరోపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పోచమ్మ ఆలయంలో 60 సంవత్సరాల నుంచి మా పూర్వీకులు తదనంతరం మేము ఆలయ ఖర్చులు అన్ని భరిస్తూ పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాత ఆలయం శిధిలావస్థకు చేరడంతో కొత్తగా ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టకు ముముర్తం తేదీ నిర్ణయించగా కొంత మంది నాయకులు అడ్డుకుంటున్నారని, ఇలానే అడ్డుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## రాజకీయ కుట్రలో భాగమే కవితక్కపై కేసు

**-టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని రాజకీయ కుట్రలో భాగమే తెలంగాణ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు,ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితక్కపై కేసులు పెడుతున్నారని టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడానికి బిఆర్ఎస్ పార్టీని ప్రకటించిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఈడీ,ఐటీ, సిబిఐ దాడులు పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బిజెపి ఇలాంటి కుయుక్తులు పన్నుతుందని కవితక్కపై దురుద్ధేశంతో కూడిన కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలంగాణలో బిజెపి చేస్తున్న రాజకీయ కుట్రలను వ్యతిరేకించలేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేమని అన్నారు.దేశంలో నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఎదుగుతున్న తీరును ఓరువలేఖనే బిజెపి ఇలాంటి కుట్రలు చేస్తోందని ఇది ప్రజలు గమనిస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రులను ప్రభుత్వాన్ని కార్మిక వర్గం కాపాడుకుంటదని అన్నారు.బిజెపికి మహిళల పట్ల గౌరవం లేదని కేసులు పెట్టి విధింపులకు గురి చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌కేవి జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, గుండె బోయిన కొమురయ్య, బొల్లం ప్రసాద్, శ్రీను, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సహకార సంఘం తోడ్పడాలి



**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**
జర్నలిస్టుల సంక్షేమానికి హౌసింగ్ పరస్పర సహాయ సహకార పరపతి సంఘం తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుదవారం ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో పరస్పర జర్నలిస్టు హౌసింగ్ పరస్పర సహాయ సహకార పరపవతి సంఘం తొలి మహాసభ సంఘం అధ్యక్షులు పొడేటి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి నడుమ వారథిగా వ్యవహరిస్తూ సమస్యలు ప్రతిబింభించేలా జర్నలిస్టులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు వ్యక్తిగతమైన సమస్యలు, వృత్తిలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటు న్నారు. అనేక సమస్యలను ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తమ వృత్తి ధర్మాన్ని నెరవేర్చడం అభినందనీయమన్నారు. జర్న లిస్టుల తమ వ్యక్తిగత, కుటుంబ బాగోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితోని అనేక అవకాశాలను కల్పిస్తుందని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలు బెడ్ రూమ్ ఇండ్ల ప్రక్రియ ఓ దశలో ఉందని, త్వరలో పూర్తి అయ్యేలా తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ప్రెస్ క్లబ్ భవనం పూర్తి కావచ్చిందనీ సంక్రాంతి నాటికి ప్రారంభించుకునేలా తగు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. జర్నలిస్టుల ఐక్యతను చాటుకోవడం శుభ సూచికమని సంతృప్తిని వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం బాధ్యత తీసుకొని ఇదే ఐక్యతను కొనసాగించేలా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అద్యఓఉలు ఉగ్గిడి శివుడు, ఉపాధ్యక్షుడు రడం శ్రీనివాస్, కార్యదర్శి బొందలపాటి కిరణ్, కోశాధికారి, కుండె సురేష్, కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి విద్యాసాగర్, కారుపోతుల విజయ్‌కుమార్, పాలంచ సత్యనారాయణ, మేరుగు మోహన్, వడ్లకొండ పవిత్రన్, కోదాటి గోపాలకృష్ణ, ఆగారపు స్వామి, ముత్తోజి కిరణ్, అమ్మరాజు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మృతుల కుటుంబాలకు జడ్పీచైర్‌పర్సన్ భరోసా



**శాయంపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :**
జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట మండలంలోని వివిధ కారణాలతో మృతిచెందిన పలువురు ముఖ్య కార్యకర్తల కుటుంబాలను బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేశారు. మండలంలోని నర్సింహుల పల్లి గ్రామానికిచెందిన గోనె కొమురమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. సూరంపేట గ్రామానికిచెందిన బోనాల రాధమ్మ, బోనాల బాపురావు, గట్లకనిపర్తి గ్రామానికిచెందిన చెన్నబోయిన మహేందర్, తొంబరాపు శాంతమ్మ కుటుంబాలను పరామర్శించారు. అలాగే మండలకేంద్రానికిచెందిన సీనియర్ నాయకులు బలిజె నరసింహరాములు అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన క్రమంలో ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గట్లకనిపర్తి గ్రామంలో ప్రభుత్వం డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందిస్తున్న కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మండలపార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

### బి.ఎన్ ఆర్ కెఎస్ కార్మికుల నాయకుల ముఖ్య సమావేశం

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 07:**
బిఎన్‌ఆర్‌కెఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం)యొక్క రాష్ట్ర కమిటి సమా వేశంలో జిల్లాకార్మిక నాయకులు పాల్గొనడం జరిగింది. బిఎన్‌ఆర్‌కెఎస్ కార్మికుల సంఘ వ్యవస్ధాపకులు రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న అధ్య క్షుతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి హన్మకొండ ఇంచార్జి పంకెర్ల కుమారస్వామి రాష్ట్ర ప్రచార కార్యదర్శి వరంగల్ జిల్లా ఇంచార్జ వేములకొండ సంపత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ పాల్గొన్నాడం జరిగింది. ఈ సమావేశంలో కామల్ల అయిలన్న తెలిపాన వివ రాల ఆదేశానుసారం ఈ నెల 19.20 వ రోజున కామరెడ్డి లో జరిగే కార్మిక శిక్షణ తరగతులకు రాష్ట్ర కమిటి సభ్యులు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నాలని తెలిపారు.

## సీఈఆర్ క్లబ్‌లో గిఫ్టులు పంపిణీ



**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో సమకూర్చిన బహుమతులను బుధవారం సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు, సీఈఆర్ క్లబ్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, సెక్రటరీ లిక్కి చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా అందించారు. ట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం, కుమార్, రాజయ్య, రామ సుబ్బారావులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

రాయపర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాలల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి పథకం నుండి మంజూరైన నూతన పాఠశాల భవన నిర్మాణకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీం, మార్గం సారంగం సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ్‌చందర్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఫౌడిశెట్టి రామరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందురామ్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, పార్టీ నాయకులు, ఉబ్బని సింహాద్రి, దేదావత్ ఉపేందర్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుభ్రత పాటించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో శుభ్రత పాటించాలని ప్యానెల్ టీం కన్వీనర్ సాయిబాబా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలు ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ విద్యాబోధన, వసతి గృహ శుభ్రత, మరుగుదొడ్లు, విద్యుత్, వివిధ సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ కిషన్ నాయక్, టీం సభ్యులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసాచార్యులు, శంకరయ్య, కృష్ణమూర్తి, శ్రీలత, రాకేష్ శర్మ, పాపాయ్య, కొమ్మాలు, ఉపాధ్యాయులు రాందాస్, వీరు, వెంకటయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



## జోగినిపల్లి సంతోష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుడివంశీధర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు టీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు, లింగాల ఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ జన్మదినం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఛలో డిల్లీని విజయవంతం చేద్దాం

**డాక్టర్ భూక్యా రాజారాంనాయక్**

రాయపర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భూక్య రాజారాంనాయక్ ఆధ్వర్యంలో వచ్చే విద్యాసంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటిని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12, 13 తేదిలలో గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఛలో డిల్లీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ భూక్య రాజారాం నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పన్యానాయక్ తండాలో ఛలో డిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్య రాజారాంనాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో 13వ షెడ్యూల్‌లో పేర్కొనబడిన రెండు గిరిజన యూనివర్సిటీలు ఎపిలో 2019లోనే ప్రారంభించబడింది. తెలంగాణలో ప్రారంభించాల్సిన గిరిజన యూనివర్సిటీని ఇంకా ప్రారంభించకుండా గిరిజనులకు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా వర్సిటీని ప్రారంభించకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని వచ్చే విద్యా సంవత్సరంలోగా ప్రారంభించాలని వైస్ ఛాన్సర్ నియామకం చేసి యూనివర్సిటికి తగిన బడ్జెట్‌ను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య వెంకట్‌రామ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్, భూక్య రవినాయక్, భూక్య సర్వన్‌నాయక్, భూక్య భూషన్, భూక్య భాస్కర్, భూక్య గరీబానాయక్, భూక్య వెంకన్న, భూక్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**- ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్**

కురవి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమంగా భూములను ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరుపుతున్నారని ఎంపిపి గుగులోతు పద్మావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణలో అలసత్వం ఉండడం వలనే యథేచ్ఛగా పుట్టగొడుగుల్లా వెంచర్లు పుట్టుకొస్తున్నాయని, సహజ వనరులను సైతం బాంబుల మోతతో పెకిలించి వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండి కొన్ని వెంచర్ల నిర్మాణం చేస్తున్నారన్నారు. ఇంతటి మోసాలకు పాల్పడుతున్న చర్యలు తీసుకోకుండా అధికారులకు వత్తాసు పలకకుండా పారదర్శకంగా విచరణ జరిపించాలని డిమాండు చేశారు. ఇవే కాకుండా గ్రామాల్లో అనుమతి లేకుండా క్వారీలు, క్రషర్లను ఏర్పాటుచేయడంపై లిఖితపూర్వకంగా అన్ని ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలియచేశారు.

# ఉపాధి హామీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**- ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంఘం జెఎసి రాష్ట్ర చైర్మన్ పార్థసారధి**

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులుగా పనిచేస్తున్నామని ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవటం వలన ఉత్సవ విగ్రహాలులాగానే మిగిలిపోతున్నామని ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంఘం జెఎసి రాష్ట్ర చైర్మన్ పార్థసారధి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర గిరిజన మహిళ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి వారి నివాసంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఉద్యోగులుగా చేస్తున్న మమ్ములను త్వరితగతిన ప్రభుత్వం స్పందించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను కలిసి మా సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషిచేయాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాకాంబ్రం, కీర్యా, అచ్యుత్, రమేష్, మంగ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో వైన్ షాపు సీజ్

బయ్యారం డిసెంబరు 7 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కనదుర్గ వైన్‌షాపులో మద్యం అధిక దరలకు అమ్ముతున్న వైన్‌షాపును అబ్కారి శాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. కనదుర్గా వైన్‌షాపులో యంఆర్‌పి దర కంటే అదనపు రేట్లతో అమ్మకాలు చేస్తున్నట్లుగా ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులకు పిర్యాదులు పోవడంతో అధిక దరలకు అమ్మకాలు చేస్తున్న వైన్‌షాపును సీజ్‌చెయ్యాలని అబ్కారి శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఎక్స్‌జ్ ఎస్‌ఐ మాదవి నాయకత్వంలో వచ్చి సీజ్ చేశారు.

# ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు

**-దివ్యాంగులకు క్రీడా పోటీలు, బహుమతులు ప్రధానం**

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్**





మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7: అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనుషులకు తీసిపోనివిధంగా విధి రాత వలన అంగవైకల్యంతో పుట్టిన దిదివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అంగవైకల్యాన్ని జయిస్తూ అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యరకమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు దివ్యాంగులకు చేయూత ఇవ్వాలని, అన్ని రకాలుగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.సునిత మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని అన్ని రకాలుగా దివ్యాంగులను ఆదుకోవాలని అన్నారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి అనిత, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, సేవా సెక్రటరీ షాకిరాబేగం, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎంసీల్లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలి

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలన్నింటిలో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహజంచారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలు , ఉప మార్కెట్ కమిటీలలో రైతులు తాము పండించిన పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగే విధంగా జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఉన్న ట్రేడర్లు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఆలీం, డీఏవో అభిమన్యుడు, జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులు, ప్రైవేట్ ట్రేడర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 10న ఉమ్మడి జిల్లా హాకీ జట్ల ఎంపికలు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:

ఈ నెల 10వ తేదీన జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉమ్మడి హాకీ జట్ల ఎంపికలు జరుగుతాయని జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ అన్నారు. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సబ్ జూనియర్ బాలికలు, సీనియర్ పురుషుల జట్ల ఎంపికలు ఆదివారం శ్రీరామచంద్ర ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్నాయన్నారు. సబ్ జూనియర్ బాలికల ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారినులు 1.1.2006 తర్వాత జన్మించిన వారే ఉండాలని, హాకీ ఇండియా పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకన్న వారికి మాత్రమే జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని కార్యదర్శి భట్టు ప్రేంకుమార్ తెలిపారు. ఈ నెల 24 నుంచి 26 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ ఎస్‌కే ఇమాంను 9581111776 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

పాల్వంచ, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:

డాక్టర్ శ్యామలా గోపాలన్ పుట్టినరోజు సందర్భంగా శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేశారు. మండలంలోని సోములగూడెంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. 700 మందికి ఉచిత మందులు పంపిణీ చేశారు. పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కేక్ కటింగ్ చేసి 250 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సుమారు 30 మంది వికలాంగులకు నిత్యావసరాలు ఇచ్చారు. రక్తదాన శిబిరం నిర్వహించి 70 మందికి రక్తదానం చేశారు. ఆటో డ్రైవర్లకు జీవిత భీమా సుమారు 600 మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు బీమా చేయించి ఖాకీ చొక్కాలు అందించారు. ఈ కార్యక్రమంలో జానకీరెడ్డి, ఊకంటి గోపాలరావు, చారుగుండ్ల రమేష్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, మున్సిపల్ లక్ష్మణ్‌రావు, కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్, సిబ్బంది సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలి: కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:



డీఎంఎఫ్‌టీ, సీడీసీ, ఎస్‌సీఏ, సీఎస్ఆర్, సీబీఎఫ్, ఎస్‌డీఎఫ్, సీడబ్ల్యూఎఫ్ నిధులతో చేపట్టిన పనులను జనవరి 15వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, పరిశ్రమల అధికారులతో పనుల ప్రగతిపై ఆయన సమీక్షించారు. అటవీ అనుమతులు వల్ల ఆగిన పనులపై నివేదికలు అందజేయాలని, పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన నిధులు మంజూరు చేసినప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. సీడీసీ నిధులు గురించి ప్రస్తావిస్తూ 2014-15 నుంచి 2018-19 వరకు చేపట్టిన పనుల్లో చాలా వరకు పూర్తి చేశామని, మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. పెండింగ్ పనులు పూర్తి చేయడంలో ఇంజనీరింగ్ అధికారుల కృషిని అభినందించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మదుసూదన్ రాజు, సీపీవో శ్రీనివాసరావు, రోడ్లు భవనాల ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈలు సుధాకర్, మంగ్యా, గిరిజన ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కామేపల్లిలో గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 34వ,రోజు స్వామివారి పడిపూజాను బుధవారం ఘనంగా నిర్వహించారు.పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లుస్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి సారథ్యంలో పడిపూజా కార్యక్రమంను వైభవంగా బానోత్ రమేష్ వారి సతీమణీ లతాశ్రీ నిర్వహించారు దుంపటి ఉపేందర్ స్వామి, నవీన్ స్వామి, గొట్టం మురళిస్వామి, తాత నరేష్‌స్వామి, రవిస్వామి, నిఖిల్‌స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# నర్సంపేట వార్త

## తరుచు విద్యుత్ కోతలు

◆ అందకారంలో నల్లబెల్లి మండలం
◆ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం
శూన్యం అంటున్న మండల ప్రజలు

**నల్లబెల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ కనురెప్ప పాటైన విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తామని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టి నప్పటికి కొంత మంది అధికారుల నిర్లక్ష్య ంతో పాటు క్రింది స్థాయి సిబ్బంది కార ణంగా తరుచు విద్యుత్ కోతలు జరిగి నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలు అందకారంలో ఉండాల్సి న పరిస్థితులు నెలకొన్నాయని మండల ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది. గత కొంత కాలంగా ప్రకృతి వైపరిత్యాలు విద్యుత్ యంత్రాలలో వచ్చే సమస్యల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందన్న విషయం విదీతమే ఈ నేపథ్యంలో ఎలాంటి విద్యుత్ పరికరాల సమస్య లేకున్నా తరుచు సమయ పాలన, ముందస్తు హెచ్చరికలు లేకుండా విద్యుత్ కోతలు జరుగుతుండటంతో మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఉదయం గ్రామ పంచాయతీల ద్వారా నల్లా నీటిని అందించే సమయంలో 4, 5 సార్లు విద్యుత్‌ను ఆపివేయడం, ఇంకో పక్క సాయంత్రం ఆరు గంటల నుండి 8గంటల మధ్య కాలంలో 7 నుంచి 8 మార్లు విద్యుత్ నిలిపి వేయడం లాంటి కార్యక్రమాలు జరుగుతున్నప్పటికి దీనిపై సంబందిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకో పక్క విద్యుత్ శాఖలో భాగమైన ఎంఆర్‌టి విభాగానికి సంబందించిన అధికారులు విద్యుత్ సబ్‌స్టేషన్లలో వచ్చే సమస్యలను పరిష్కరించకపోవడంతో పాటు పరికరాలు సరిగ్గా లేని చోట ఏర్పాటు చేయకపోవటమేనని ఈ సమస్యకు కారణం చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో ఇంత ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికి సంబందిత ఉన్నతాధికారులు పట్టించుకోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రజలు సూటి ప్రశ్న వేస్తున్నారు. ఉదయం పంచాయతీ నల్లాలు వేసే సమయంలో తరుచు విద్యుత్ అంతరాయం కావడంతో పంచాయతీ సిబ్బంది పలు మార్లు నల్లాల బావి వద్దకు వెళ్లి మోటర్లు ఆన్‌చేయడం ఇబ్బందిగా ఉందని వారు వాపోతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రైసు మిల్లులతో పాటు చిన్న పరిశ్రమలు ఈ విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని




నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య అధికారుల నిర్లక్ష్యమా.. క్రింది స్థాయి సిబ్బంది అలసత్వమా అని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా విద్యుత్ సరఫరాపై దృష్టి పెట్టి నిరంతరం అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని సంకల్పానికి సంబందిత అధికారులు తూట్లు పొడుస్తున్నారని పలు విమర్శలు వినపడుతున్నాయి. ఏదేమైనప్పటికి విద్యుత్ అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి తరుచు అందకారంలోకి వెళుతున్న మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో సైతం ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందించిన సర్పంచ్



**చెన్నారావుపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కేషబోయిన కమలాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఏఐసీసీ సభ్యులు మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాదిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉపసర్పంచ్ వీరన్న నాయక్, గ్రామ పార్టీ అద్యక్షులు పులిచేరు రాజేందర్, ఉపాధ్యఓఉలు లావుడ్య వెంకన్న, బొనగిరి స్వామి, నాయకులు ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, బాలాజీ, ఒంటరి రాజు, కొమ్మాలు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, గొడిశాల రాజు, పడిదం రాకేష్, వీరు, కొమురయ్య, ముత్యం రాజయ్య, త్రినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఉపసర్పంచ్ ఓడేటి తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి విద్యార్థులు గురుకుల స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా బుదవారం సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గురుకుల పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు వరం లాంటిదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు వచ్చే విధంగా విద్యార్థులు నిరంతరం కృషి చేయాలన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే అహర్నిషలు కృషి చేయాలన్నారు. ప్రధానో పాధ్యాయురాలు పద్మశ్రీ, ఉపాధ్యాయులు రమాదేవి, ఈదుల వీర స్వామి, నీరజ, తిరుపతి, నాగేశ్వరచారి, రఘు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రేవూరి



**దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రడం సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందారు. బుదవారం పార్థీవ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుమారుడు రడం సుధాకర్ రడం రమేష్‌లను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అద్యక్షులు చుక్క రమేష్, రడం రాజేందర్, కొక్కు మొగిళి, పెంచాల సతీష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు మల్లంపల్లి విద్యార్థిని ఎంపిక



**దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌కు చెందిన సాయితేజా రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాలబాలికల కోకో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నవంబర్ 27న హన్మకొండ జెఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్స్ బాలబాలికల కోకో పోటీల్లో గెలుపొందారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 9, 10, 11వ తేదిల్లో హైదరాబాద్‌లో జరుగుతాయని పీఈటీ స్వప్న తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. అనంతరం విద్యార్థినిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే అహర్నిషలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముప్పారపు జగదీశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు... ముగ్గురిపై కేసు నమోదు



**నల్లబెల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని నందిగామ గ్రామంలో బుదవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం కథనం ప్రకారం మండలంలోని నందిగామ గ్రామంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా గుడుంబా తయారు చేయడంతో పాటు విక్రయిస్తున్నట్లుగా విశ్వాసనీయ సమాచారం రావడంతో గ్రామంలోని ఆ గుడుంబా తయారి స్థావరాలపై దాడులు నిర్వహించి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడంతో పాటు 650 లీటర్ల పానకాన్ని ద్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారాం పేర్కొన్నారు. ఈ దాడులలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరె కులస్తులను ఓబీసీలో చేర్చాలి



**దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

ఆరె కులస్తులను ఓబీసీలో చేర్చాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చిట్టిపెల్లి శివాజీ అన్నారు. మండలంలోని గిర్నిబావి వందన గార్డెన్‌లో బుదవారం ఆరె సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం శివాజి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులస్తులను ఓబీసీలో చేర్చ కపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓబీసీలో చేర్చకపోవడంతో ఉద్యోగ అవకాశాల్లో చదువుల్లో వెనుకబడి పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆరె కులస్తులను ఓబీసీలో చేర్పించి ఆదుకోవాలన్నారు. హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుకినె రాజేశ్వర్‌రావు, హింగ్లె శివాజి, మోర్తాల చందర్‌రావు, అంజన్‌రావు, మోహన్‌రావు, రాజేష్, గుండెకారి రంగారావు, ఒలిగె నర్సింగరావు, రాజేశ్వర్‌రావు, శ్రీని వాసరావు, హింగోలి వీరన్న, రమేష్, మోర్తాల రాజు, రతన్, కొల్లూరి మోహన్‌రావు, లింగంపెల్లి ఉమా రవీందర్, హింగోలి రాజేశ్వర్‌రావు, మనోహర్‌రావు, అంబరకొండ సుమలత నరేందర్, సోలెంకి లింగన్న, మోర్తాల గణేష్, బూర్గుల రాజేశ్వర్‌రావు, చందర్‌రావు, ఆనంద్, రమేష్, కృష్ణంరాజు, హింగ్యె రాజు, శ్రీనివాస్, బూర్గుల రాజు, మోర్తాల నర్సింగరావు, రంపీస రతన్, రగుసాల చిరంజీవి పాల్గొన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం



**దుగ్గొండి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శంయ్యపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుండి రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో బుదవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయమాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రైతులకు ఉచిత ఎరువులు రుణమాఫి వాగ్ధానాలతో మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోం నిరుద్యోగ బృతి, కేజీ టూ పీజీ ఉచిత విద్య డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇస్తామని చెప్పిన పాలకులు ఇప్పటి వరకు కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు చుక్క రమేష్, నాయకులు నల్లబెల్లి సుదర్శన్, బొల్లపల్లి రాము, వడ్డెపెల్లి కృష్ణ, పెంచాల సతీష్, బూతం మదు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్ర ఫలాలు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య

*ములుగు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

ములుగు గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో వైజ్ఞానిక, సాంకేతిక వెలుగులు అందించడానికి జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, ఇట్టి విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. తెలంగాణ మోడల్ పాఠశాల బండారుపల్లి లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక, ఇన్స్పైర్ ప్రదర్శనలను ప్రారంభి ంచడానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పిల్లల్లో వైజ్ఞానిక వైఖరులను మరియు ఆలోచనలను పెంపొందించడానికి గతంలో మన జిల్లా నుండి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్లు పాఠశాలలో ప్రదర్శించి విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో సైన్స్, గణితం ఇతర ఉపాధ్యాయులు కలిసికట్టుగా ప్రయోగశాలలను పిల్లలకు అందుబాటులో ఉంచుతూ శాస్త్రీయ నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. డిఈఓ జి. పాణిని మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను బోధన అభ్యసన కార్యక్రమంలో వినియోగించుకుని ప్రాజెక్టులు, అనుభవాత్మక బోధన, అభ్యసన ప్రక్రియల ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులను పెంపొందించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు మన భారతదేశంలోను ఇతర దేశాలలోను శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు చేసిన శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ఒక్క శాస్త్రవేత్త జీవిత చరిత్రనైనా సంపూర్ణంగా చదివి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే పిల్లలు కూడా భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో సైన్స్ కేంద్రం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. జిల్లా స్థాయిలో సైన్స్ ఫేయిర్, ఇన్స్పైర్ ప్రదర్శనలు 260 కాగా ఉపాధ్యాయ ప్రదర్శనలు 14 వచ్చాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జీవింతరావుపల్లె సర్పంచ్ రత్నం భద్రయ్య, డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, ప్రిన్సిపాల్ శోభారాణి, డీఈఓ కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రమాదేవి, రాజు, ఎంఈఓ సామల శ్రీనివాసులు, దివాకర్, సాంబయ్య, సురేందర్, రాజేశ్, వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు పోశాల వీరమల్లు, కందాల రమేష్, సురేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా శరత్

## కుమ్మర్లు ఐక్యతతో మెలగాలి

## జిల్లా అధ్యక్షులు ఆశాడపు దేవేందర్

*ములుగు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

కుమ్మరి సంఘం ములుగు మండల అధ్యక్షునిగా ఒడెల శరత్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆశాడపు దేవేందర్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద ములుగు మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆశాడపు దేవేందర్ హాజరై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఒడెల శరత్‌ను నియమించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ శరత్ అనేక సంవత్సరాల నుండి కుమ్మర్ల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఒడెల శరత్ మాట్లాడుతూ తనను మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన జిల్లా అధ్యక్షుడు దేవేందర్, ప్రధానకార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి బాబురావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి రాజు, ఒడెల రమేష్, కొత్తపల్లి బాబురావు, సముద్రాల స్వామి, వీరన్న, శనిగరపు గణేష్, ఒడెల సాయితేజ, పాలడుగుల రాజు, గొల్లపల్లి శ్రీను, గొల్లపల్లి రాజ్ కుమార్, నాంపెల్లి దేవేందర్, నెల్లుట్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించండి

## మహిళా సంఘాలకు మినీ డైరీలు ఏర్పాటు చేయండి

## డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌ను కోరిన జడ్పీ చైర్మన్

*ములుగు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు పాడి పరిశ్రమ ద్వారా ఆర్థిక స్వాలంభనకు సహకరించాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ నూతనంగా తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి సోమ భరత్ కుమార్‌ను ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో డైరీ డెవలప్‌మెంట్ కోసం సహకరించాలని, ఆదివాసీ గ్రామాలు కూడా ఎక్కువగా ఉన్నాయని, మినీ డైరీలు మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు అందించాలని కోరారు. దీనితో సోమ భరత్ కుమార్ సానుకూలంగా స్పందించి పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలో మినీ డైరీలను ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు జడ్పీ చైర్మన్ తెలిపారు.



# రామప్ప సరస్సు పూర్తిస్థాయి తైబందీ

## కాలువల్లో మోటర్లు పెడితే క్రిమినల్ చర్యలు

## ఐబి ఈఈ వెంకట కృష్ణ

*ములుగు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట లో గల రామప్ప సరస్సు తైబందీ పూర్తిస్థాయిలో ఇవ్వనున్నట్లు ఈఈ వెంకట కృష్ణ తెలిపారు. 22-23 సంవత్సరానికి యాసంగి పంట పండించుటకు గాను ఇరిగేషన్, రెవెన్యూ వ్యవసాయ శాఖ రైతులతో కలిసి బుధవారం పాలంపేటలో రైతు వేదికలో సమావేశమయ్యారు. 5180 ఎకరాలు గల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందించుటకు నిర్ణయం తీసుకున్నారు. జనవరి 2 వరకు పూడికతీత, చెత్తచెదారాన్ని తొలగించి నీటిని విడుదల చేయాలని, ఇరిగేషన్ సిబ్బంది తక్కువ ఉన్నందున రైతులు పరస్పరం సహకరించాలని కోరారు. కాలువల్లో అక్రమంగా మోటర్లు పెట్టి రైతులకు ఇబ్బందులు గురిచేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలువలకు గండ్లు పెట్టిన, అడ్డకట్టలు వేసిన, కాలువ గట్లు చెడగొట్టి సేద్యంలో కలుపుకున్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడుదున్నారు. ఆయకట్టుదారుల 120 నుండి 130 రోజుల పరిమితి గల చిన్న వంగడాలను ఎంపిక చేసుకొని ధాన్యాన్ని పండించాలన్నారు. దీర్ఘ కాలిక వంగడాలను సాగు చేయవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, తహసీల్దార్ మంజుల, డీఈ రవీందర్ రెడ్డి, ఏఈలు శ్రీకాంత్, నారాయణస్వామి, వర్క్ ఇన్స్పెక్టర్ మార్క దేవేందర్, లాస్కర్ రాము, వ్యవసాయ విస్తరణాధికారి కావ్య, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# కన్నాయిగూడెంలో కొమురం భీం విగ్రహం

*కన్నాయిగూడెం, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

కన్నాయిగూడెం మండలంలో కొమురం భీం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన గురువారం ఉదయం భూమి పూజ నిర్వహించనున్నారు.



ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పోదం బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మండలంలోని ఆదివాసీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళా సంఘాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలం రాంబాబు, పీరీల శ్రీనివాస్, ఆలం సంతోష్, కోరగట్ల రవీందర్, పీరీల బిక్షపతి, ఆలం ప్రభాకర్, యాలం మురళి, గుండ్ల పాపారావు, ఆలం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్తోమెట్రిస్టులకు నియామక ఉత్తర్వులు

*ములుగు, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి



వెలుగు కార్యక్రమానికి అర్హులైన ఆప్తోమెట్రిస్టులను వారి అర్హతను బట్టి ఎంపిక చేసి నియామక ఉత్తర్వులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అందజేశారు. ఈ నియామక ఉత్తర్వులు అందిన వారు తొమ్మిదో తారీఖు డిసెంబర్ 5 గంటల లోపు జాయిన్ కావాలని ఆదేశాలు జారీ చేశారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

## మహిళకు తీవ్రగాయాలు

*వెంకటాపూర్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :*

ఆర్టీఓ ఆఫీసుకు ద్విచక్ర వాహనం రిజిస్ట్రేషన్‌కు కోసం భార్య భర్తలు వెళ్తుండగా పాలంపేట నల్లగుంట గ్రామం క్రాస్ వద్ద కారు ద్విచక్ర వాహనం ఢీకొనగా చిన్నబోయిన పల్లి గ్రామానికి చెందిన రాగూర్ భీం సింగ్ కు స్వల్ప గాయాలు కాగా, ఆయన భార్య గంగాబాయికి తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ములుగు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం చేసిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.



# విద్యార్థి ఉద్యమకారుల చరిత్ర మరువలేనిది

◆ విద్యార్థి ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తాం
◆ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణలో విద్యార్థి ఉద్యమకారుల చరిత్ర ఎన్నటికి మరువలేనిదని ప్రభుత్వ చీఫ్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం

తెలంగాణ దీక్ష దివాస్ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో తెలంగాణ పోరాట చేసిన విద్యార్థి, యువజన ఉద్యమకారుల అలయ్ బాలయ్ కార్యక్రమం హనుమకొండలోని రెవిన్యూ అతిథిగృహంలో నిర్వహించారు. నవంబర్ 29 సందర్భంగా తెలంగాణ కోసం పోరాటం చేసిన నాయకులు, కేసిఆర్ చేసిన దీక్ష తెలంగాణ వచ్చుడో కేసిఆర్ చచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సమాజం కోసం ఉద్యమం చేసిన రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు పోతుందని, ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి ఈ దీక్షా దివాస్ కార్యక్రమం 11 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సకల జనులు విద్యార్థులు, లాయర్లు, డాక్టర్లు అనేక



సంఘాలు ఉద్యమంలో మమేకమై పని చేసాయని, అందులో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్నటువంటి ఉద్యమకారుల స్థితిగతుల వారు చేసినటువంటి పాత జ్ఞాపకాల్లో నెమరు వేసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. తెలంగాణ సమాజం అంతట ఉద్యమం కొనసాగి, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మరోసారి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి, బంగారు తెలంగాణ కోసం, భవి తరాల భవిష్యత్తు కోసం పునాధి వేస్తుందని అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్ మాట్లాడుతూ దీక్ష దివాస్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఉద్యమకారుల చరిత్రను బుక్ లేట్ల ద్వారా తీసుకోవడం, వారి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఆనందంగా ఉందని, దీనికి సహాయ సహకారాలు ఇచ్చిన వినయ్ భాస్కర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి వారే చరిత్ర రాసుకోవాలని అదేవిధంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమకారులు మీ చరిత్రను మీరే రాసుకోవాలని, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ దినేష్‌కుమార్, విద్యార్థి ఉద్యమకారులు రాజేష్, ఫిరోజ్, జోరిక రమేష్, వీరేందర్, కంజర్ల మనోజ్, బైరపాక ప్రశాంత్, నాగరాజు, శరత్‌చంద్ర, చిరంజీవి, జడ్పిటిసిలు సైదిరెడ్డి, శ్రీరాం శ్యామ్, రంజిత్, నాగరాజు, ఇండ్ల నాగేశ్వరరావు, బండి రజినికుమార్, సౌరం రఘు, దర్శన్‌సింగ్, చాగంటి రమేష్ పాల్గొన్నారు.

# ఛలో రాజ్‌భవన్ సీపీఐ నాయకుల అరెస్టు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గవర్నర్‌ల వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఛలో రాజ్‌భవన్ కార్యక్రమం చేపట్టగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అరెస్టు అయిన వారిలో తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు, రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, మారుపాక అనిల్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనవాస్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, బస్సా రవి, గుండె బద్రి, చింతకుంట్ల వెంకన్న, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

========================

1.

పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్‌జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :

పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గాన్ని కేయూలోని హిస్టరి సెమినార్ హాల్‌లో జరిగిన పీడీఎస్‌య జిల్లా 22వ మహాసభలో ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీని 15మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి రాము ఒక ప్రకటనలోతెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా అలవాల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా బి.గోవర్ధన్, సహాయ కార్యదర్శిగా ఈసం రాకేష్, కోశాధికారిగా ఎ.ప్రవీణ్‌లతోపాటు మరో పదిమంది జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి రాములు మాట్లాడుతూ పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్‌జిల్లా నూతన కార్యవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నదని తెలిపారు. అనంతరం మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాలు అమోదించారు.

# పల్లాను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు



వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 07:

తెలంగాణ సర్కార్ రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని పూర్తి అధికారులతో మరో రెండు సంవత్సరాల పదవి కాలాన్ని పొడిగించిన విషయం విధితమే. ఈసందర్బంగా వేలేరు మండల జడ్పిటిసి చాడ సరిత విజేంద్రర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మెన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తెరాస మండల పార్టీ అధ్యక్షులు మరిజె నరసింహా రావు మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు కో ఆర్షెన్ సభ్యులు జాని మల్లికుదుర్ల ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు పీచర గ్రామ శాఖ అధ్యక్షులు పోలు తిరుపతి మండల యూత్ అధ్యక్షులు గోవింద సురేష్ లు రాష్ట్ర రైతు బంధు చైర్మెన్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాధపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణానికి కలిసికట్టుగా పనిచేయాలి

-గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ నిర్మాణం కొరకు ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బుధవారం శాయంపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్రసత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు ప్రతీఒక్కరు ఐక్యంగా పనిచేయాలని కోరారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీదే అధికారమని, పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో మండలపార్టీ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక కష్టం



నడికూడ,ప్రభాతవార్త:

మెడిసిన్ విద్యార్థినికి ఆర్థిక కష్టం వచ్చింది.నీట్ పరీక్షలో మంచి మార్కులు సాదించి మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ సాదించిన విద్యార్థిని ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతుంది.నడికూడ మండలం ముస్యాలపల్లి గ్రామంలోని బొట్ల స్వామి వసంతల కూతురు బొట్ల సంజన అనే విద్యార్థిని నీట్ పరీక్షలో 379 మార్కులు సాదించి సిద్దిపేటలోని సురభి ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాదించింది.దాదాపు ప్రతి సంవత్సరానికి 2 లక్షల వరకు ఖర్చులు అవుతాయి.రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఆమె కుటుంబం ఉంది.కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు సంపాదించినా పై చదువులకు ఆర్థిక భారం కావడంతో దాతలు ఆదుకోవాలని వేడుకుంటోంది.




# మహిళల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మహిళలే కేంద్రంగా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలకు శ్రీకారం చుట్టిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం దామెర మండలం లాదెళ్ల గ్రామంలో రూ. 20లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్ల ప్రారంభం రూ. 20లక్షలతో నూతన మహిళ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి షీటీమ్స్, వీ- హబ్, కేసిఆర్ కిట్ వంటి అనేక వినూత్న కార్యక్రమాలు టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు భరోసాతో ఉంటేనే కుటుంబం అభివృద్ధి పథంలో సాగుతుందని భావించిన సీఎం కేసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళ కోసం విప్లవాత్మకమైన అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారు. తెలంగాణ ఆడబిడ్డల అభివృద్ధికి సీఎం కేసిఆర్ మానవీయ కోణంలో మహత్తరమైన పథకాలు రూపకల్పన చేశారు. వమిళా సాధికారతకై కేసిఆర్ సర్కారు విభిన్నమైన ఆలోచనతో విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తోందని అన్నారు. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లి బిడ్డల సంరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినధులు, అధికారులు, తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదుకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్ల నమోదుకు పూర్తి స్థాయిలో సహ కారం అందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కోరారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ సీఈవో రవికిరణ్, హనుమకొండ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ మాటాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా 2023 రూపకల్పనలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఓటు నమోదుపై రాజకీయ పార్టీ ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఇదే తొలిసారి అని అన్నారు. నవంబర్ 9 నుండి డిసెంబర్ 5- 2022 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 291,063 ఫారం- 6 దరఖాస్తులు రాగా, 38860 దరఖాస్తులు పరిష్క రించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఫారం- 7 దరఖాస్తులు 80461 స్వీకరించి, 13949 డిస్పోజ్ చేయడం జరిగిందని, ఫారం- 8 దరఖాస్తులు 57169 దరఖాస్తులు స్వీకరించి 11948 దరఖాస్తులు డిస్పోజ్ చేయడం జరిగిందని మిగతా పెండింగ్ దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, వరంగల్ కలెక్టర్ గోపి, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో వాసుచంద్ర, పీడీడీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, నాయిని రాజేందర్‌రెడ్డి, నిరంజన్, ఇవీ శ్రీనివాస్, రావు పద్మ, పాల్గొన్నారు.

# మండల ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం

◆ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్యోన్ముకులై పని చేయాలి

◆ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 07:** పార్టీ బలోపేతానికి మండలం లోని ప్రజా పతినిధులు కార్యక్తలు నాయకులు కార్యోన్ముకులై పని చేయాలని వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం హన్మకొండ హంటర్ రోడ్డు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో ప్రతి కడపకు రాష్ట్ర



ప్రభుత్వం అమలు చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథాకాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు నాయ్యకులు కొత్త పాత అనే తేడాలేకుండా అందరూ కలిసి సమిష్టి నిర్ణయాలతో పార్టీ పతిష్టానికి కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పతినిధులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం



**మామూనూర్ ప్రభాతవార్త డిసెంబర్ 07:** భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమాన్ని చిన్న గుంటూరు పల్లి గ్రామం ములుగు మండలం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సిహెచ్ సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ పైన అవగాహన కలిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పంటలను సహజ సిద్ధంగా పండించడం వలన భూస్వారాన్ని కాపాడుకోవచ్చని పండించిన పంటల ఉత్పత్తులను మానవులు తినడం వలన కెమికల్ ఫర్టిలైజర్స్ యొక్క అవశేషాల నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయాలంటే రైతులు నేలను తక్కువ దున్నాలని పచ్చి రొట్టే ఎరువులు వేసుకోవాలని అపరాలతో పంట మార్పిడి చేయాలని రైతులకు వివరించారు. బీజా మృతం జీవామృతం నీమస్త్రమ్ అగ్ని అస్త్రం తయారు చేసే విధానం గురి ంచి రైతులకు వివరించారు.ఈ కార్యక్రయానికి గృహ విజ్ఞానం శాస్త్రవేత్త డా.అరునజ్యోతి, డా.రాజు, ములుగు హర్టికలచరల్ ఆఫీసర్ వేణు, హర్టికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రమేష్ ఎఫ్ .పి.ఓ అంజి రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్ని కేసులు నమోదు చేసినా భూపోరాటం ఆగదు

◆ ఎదలకు ఇండ్ల స్థలాలు దక్కేంతవరకు ఉద్యమం ఆగదు

◆ పభుత్వ యంత్రాంగం ఎన్ని కేసులు పెట్టినా భయపడం

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 07:** మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో సర్వే నంబర్ 898లో 21.33 గుంటల ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ యంత్రాంగం ఎన్ని కేసులు నమోదు చేసిన భయపడేది లేదని పేదలకు ఇంటి స్థలాలు దక్కేంతవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హన్మకొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఒక ప్రకటనలలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇంటి స్థలాలు కావాలనే లక్ష్యంతో భూ పోరాటలు కోనసాగిస్తున్నామని ధర్మసాగర్ మండంలంలోని పెద్దపెద్యాల ప్రభుత్వ భూమిల్లో ఇల్లు లేని నిరుపెదలకు గుడిసలు వేసుకొని జీవనన కొనసాగిస్తున్నారని వారి పక్షాన సిపిఐ పోరాటం చేస్తుందని ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసిన భయపడేది లేదని తెలిపారు. అది. కారులు గుడిసె వాసులను ఇబ్బందులు గురిచేస్తే సహించేది లేదని తెలిపారు

# ప్రభుత్వ కార్యాలయంలో మహనీయుల ఫోటోలు ఏర్పాటు చెయ్యాలి

◆ అంబేద్కర్ మండలం అధ్యక్షులు అంబాల ఆనంద్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 07:** దేశానికి సేవ చేసిన మహనీయుల ఫోటోలు ప్రభుత్వ కార్యాలయంల్లో పెట్టేలా చూడాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబల ఆనంద్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటోలు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మహనీ యుని ఫోటోలు పాఠాశాలల్లో ఫోటోలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యాలయంలో ఎలాంటి ఉత్సావాలు ప్రభుత్వ అధికారులు ఉద్యోగస్దులు చెయ్యక పోవడం భాధాకరమని ఆవేదన వ్యక్తం చేసినారు. ఇంతకు ముందు ఎంపిడిఒ కార్యాలయంల్లో వర్ధంతి జయంతి ఉత్సావాలు ఏర్పాటు చేసి కార్యాలయంలో పండుగ వాతావరణం ఉన్నప్పటికి కనీసం అంబేద్కర్ వాదులను నాయకులను అహ్వానించక పోవడం వర్ధంతి జయంతి వేడుకల దూరంగా ఉండ్డి నాయకులు ప్రభుత్వ ఉద్యోగస్తులు నిర్లక్ష్యంగా ఉండడం పై మతాలబ్ ఏమిటని ప్రశ్నించారు. రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అని ప్రపంచ ప్రజలు కొనియాడగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యంగా చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల జయంతి వర్ధంతి ఉత్సావాలు కమిటి అధ్యక్షులు గొర్ర మహేందర్ అంబాల ఆర్య చేరాలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 07:** భీమదేవరపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో అంబేద్కర్ విగ్రహ ప్రతి ష్టాపనకు భూమి పూజ నిర్వహి ంచారు. బుధవారం గ్రామ సర్పంచ్ స్వాతి నాగరాజ్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పిటిసి వంగ రవి హాజరై భూమి పూజ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి అన్ని తరాలకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా ఆదర్శప్రాయమైన రాజ్యాంగాన్ని అందించి డానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల కోఆర్షన్ సభ్యులు షరీపుద్దీన్ మూచర్ల కుమార్ స్వామి గౌడ్ ఎంపిటిసి రమా ఆంజనేయులు ఉపసర్పంచ్ పి రమేష్ వార్డు సభ్యులు మండల్ అంబేద్కర్ సంఘ నాయకులు బిక్షపతి వెంకటస్వామి మధుకర్ వార్పాటి జయపాల్ రెడ్డి గ్రామ పెద్దలు ప్రజాపతినిధులు పాల్గొన్నారు.

# ఆఫ్తాల్మిక్ ఉద్యోగుల పోస్టుల నియామకం



**పోచమ్మ మైదాన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు ప్రోగ్రాంను నిర్వహించడానికి అనుమతి ఇవ్వడం వల్ల కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అనుమతితో వరంగల్ జిల్లాలో 44మంది ఆఫ్తాల్మిక్ ఉద్యోగుల నియామకం సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఏజెన్సీ వరంగల్ ద్వారా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించడం జరిగిందని డాక్టర్ కె.వెంకటరమణ డీఎంహెచ్‌వో వరంగల్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటివెలుగు ప్రోగ్రాం ద్వారా వృద్ధులకు, ఆర్థికంగా కష్టంగా ఉన్నవారికి, ప్రజలందరికి సేవచేయడానికి మంచి అవకాశంగా భావించి మీ విధినిర్వహణలో వరంగల్ జిల్లాలో కంటివెలుగు ప్రోగ్రాం ఉన్నతస్థితిలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలోడిప్యూటీ డీఈఎంవో అనిల్‌కుమార్, సూపరింటెండెంట్ చంద్రకళ, జిల్లా ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రతాపగిరిప్రసాద్, డీపీవో అర్చన, సీనియర్ అసిస్టెంట్ రజనీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుస్మిత, పృథ్వి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాజు మృతితో జీర్ణించుకోలేకపోతున్న గ్రామస్తులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 07:** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో కడారి రాజు 28 మధాహ్నాము రోజు ఎప్పటిలాగానే మడికొండ లోని వడ్డేపల్లి టిప్పర్ డ్రైవర్గా పని చేస్తున్న క్రమంలో పడిపోయినట్లు స్నేహితులు తెలిపారు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజు అనారోగ్యంతో ఉడడంవల్ల అప్పుడప్పుడు ఇబ్బందిగా ఉంటాడని బుధవారం రోజున టిప్పర్ వాహనాన్ని నడుపుతూన్న క్రమములలో స్ట్రోక్ వచ్చినట్టు తెలుపగా దగ్గర్లో ఉన్న ఎంజిఎం కు తరలించగా మార్గ మాధ్యలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడు రాజు ఇంకేమైన కారణాలు ఉండవచ్చని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు. మృతి చెందిన రాజుకు గ్రామస్తులు ప్రాణ సేహ్నితులు నివాళు అర్పిస్తూ జీర్ణిఉకోలేకపోయి కన్నీరుగా విలపిస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులను శంకుస్దాపన చేసిన కార్పొరేటర్



**హసనపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 07:** జక్కుల రజిత వెంకటేశ్వర్లు హసనపర్తి మండలం 55వ డివిజన్ పరిధి లోని గోపాలపుర్ లోని వెంకటేశ్వర కాలని లో సుమారు 10 లక్షల రూపాయాలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్దానిక డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు శంకుస్దాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా డివిజన్ ను శరవేగంగ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారని త్వరలో ఆదర్శ డివిజన్‌గా పేరొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోడివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్ యూత్ నాయకులు నమిండ్ల అరుణ్ అరెపల్లి రాజు కాలనీ పెద్దలు శ్యామ్ శ్రీనివాస్ సురేష్ చక్రపాణి గురుమూర్తి పాల్గొన్నారు.

# బస్తి దావఖానాలను త్వరగా ఏర్పాటుచేయండి

**పోచమ్మ మైదాన్, డిసెంబరు 7 ప్రభాతవార్త** బస్తి దవాఖానాలను ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సీడీఎంఎ డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్‌లు, అధికారులతో హైదరాబాద్‌నుంచి వీడియోకాన్ప రెన్స్ నిర్వహించి మున్సిపాలిటీలకు సంబంధించిన టెన్‌పాయింట్ ప్రోగ్రామ్స్ పై సమర్థవంతంగా నిర్వహించుటకు ఆయన తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీడీఎంఎ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఉత్తమ ర్యాంక్



సాధించుటకు కృషిచేయాలని, వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. సమీకృత వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్లు, వైకుంఠధామాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హరితహారంలో భాగంగా నగరంలో సెంట్రల్ మీడియాల్లో అవెన్యూ ప్లాంటేషన్ రోడ్లకు ఇరువైపులా ఖాళీ లేకుండా మొక్కలునాటాలని, మల్టీ త్రిలేయర్ ప్లాంటేషన్ చేయాలన్నారు. టీఎస్‌బీపాస్‌లో గృహ నిర్మాణాల మంజూరు దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో ఉపకమిషనర్ రవీందర్‌యాదవ్, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జి.శ్రీనివాస్‌రెడ్డి, సిటీప్లానర్ వెంకన్న, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, డీఈ ఇష్రత్ జహా, ఆర్‌వో శహజాది బేగం పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఏసీబీ వలలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్, లెక్చరర్

**- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగినుంచి లంచం తీసుకుంటుండగా వలపన్నిపట్టుకున్న అధికారులు**

**- అదుపులోకి తీసుకుని విచారణ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పే గురువులే తప్పటడుగులు వేస్తూ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న ఒకరివద్ద నుంచి లంచం డిమాండ్‌చేసి ఏసీబీ అధికారులకు ప్రిన్సిపాల్, అధ్యాపకుడు పట్టుబడిన సంఘటన



చర్చనీయాంశమైంది. ఔట్‌సోర్స్ ఉద్యోగి నుంచి లంచం తీసుకుంటు నర్మెట మండలకేంద్రంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధా, అధ్యాపకుడు మల్లేశ్‌ను వలపన్ని పట్టుకున్న సంఘటన బుధవారం జరిగింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్‌స్కూల్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా 2013నుంచి పాఠశాల ప్రారంభం నుంచి స్వీపర్‌గా గడ్డం రేణుక పనిచేస్తుందని, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆమె వేతనం ఏజెన్సీ ద్వారా గత ఏడు నెలలవేతనం సుమారు రూ.13,600 అందుతుండగా అప్పటి నుంచి ప్రిన్సిపాల్ అనురాధకు ప్రతీ నెల రూ.3వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలు ఇబ్బందులకు గురి చేస్తుండేదని, లేనిచో నీకు వేతనం అందదని భయభ్రాంతులకు గురిచేస్తుండటంతో స్వీపర్ అకౌంట్‌లో పడుతున్న డబ్బునుంచి ప్రతీనెల 3వేల చొప్పున ఏడునెలలకు గాను 21వేలకు గాను రూ.20వేలు అందించాలని ప్రిన్సిపాల్ తెలుపడంతో రేణుక ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు, గతంలోనే రూ.2వేలు ప్రిన్సిపాల్‌కు అందించగా, బుధవారం రూ.18వేలను ప్రిన్సిపాల్ అనురాధ సూచనమేరకు అధ్యాపకుడిగా పనిచేస్తున్న మల్లేశ్‌కు అందించారు. నగదును అందిస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడంతోపాటు స్కూల ప్రిన్సిపాల్ అనురాధతోపాటు అధ్యాపకుడు మల్లేశ్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిపై పూర్తి విచారణ చేసి శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేయనున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## యువకులకు క్రీడాపరికరాలు అందించిన సర్పంచ్

*జఫర్‌గడ్, డిసెంబరు7 ప్రభాతవార్త :*

మండలంలోని రేగడితండా గ్రామపంచాయతి పరిధిలోని టీబీతండా గ్రామానికిచెందిన యువకులకు క్రీడాపరికరాలను గ్రామసర్పంచ్ భూక్య పార్వతి రవి క్రీడాపరికరాలను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని, అలాగే ప్రతీఒక్కరు క్రీడాలకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో యువకులలో నరకీడాస్ఫూర్తిని నింపాలనే లక్ష్యంతోనే యువకులకు పదివేల రూపాయల విలువగల క్రీడా పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో భక్తిభావం పెరగాలి..

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*పాలకుర్తి, డిసెంబరు7 ప్రభాతవార్త :*

ప్రజల్లో భక్తిభావం పెరగాలని ప్రపంచ ప్రసిద్ధి చెందిన గొప్ప సేవాసంస్థ ప్రజల్లో దైవచింతన పెంపొందించే భక్తి సంస్థ ఇస్కాన్ ఆధ్వర్యంలో పాలకుర్తి పవిత్ర క్షేత్రలో త్వరలో నిత్యాన్నదానం జరగనుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. కూకట్‌పల్లి ఇస్కాన్‌సంస్థ అధ్యక్షుడు మహాశ్రీంగ్ దాస్ ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీరామ్ విజయోత్సవ యాత్ర బుధవారం పాలకుర్తికి చేరుకోవడంతో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దగ్గర ఈ యాత్రను మంత్రి దయాకర్‌రావు ప్రారంభించి ఆలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు శోభాయాత్ర లో పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర పాలకర్తిలో ప్రారంభం చేయడం అదృష్టంగా భావించాలని, సేవాభావంతో పనిచేసే ఇస్కాన్‌సంస్థ పాలకుర్తిలో పాఠశాలలు, ఇతర కేంద్రాలను ఎంచుకుని నిత్యాన్నదానం చేయాలని కోరారు. సేవలకోసం సన్నూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర పది ఎకరాల భూమి ఇప్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మొదట పాలకుర్తి, తరువాత తొర్రూరులో ఈ నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేయనున్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఇక్కడ చాలా ఇండ్లుపోయినా సహకరించారని తెలిపారు. అంతేగాకుండా పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెర గ్రామాలను పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వ్యాపారసంఘాలు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

**– గిరిజనుల సంక్షేమానికి కృషిచేస్తున్న సీఎం కేసీఆర్..:**

గిరిజనుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సేవాలాల్ మహారాజ్, మెరమ్మతాడి నూతన గుడి నిర్మాణం కోసం తలపెట్టిన సేవాలాల్ మహారాజ్ రథాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గుడినిర్మాణానికి బాధ్యతగా చేపట్టాలని, ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ప్రతీ ఒక్కరిని కోరారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రవిరాథోడ్ జరుపుల బాలునాయక్, ధరావత్ బాలునాయక్, లావుడ్య దేవానాయక్, బానోతు చత్రునాయక్ మల్లునాయక్, యాకూబ్‌నాయక్, దేవేందర్ యాకూబ్‌నాయక్, తిరుపతి నియోజకవర్గంలోని గిరిజనులు పాల్గొన్నారు.



## పాఠశాలలను సందర్శించిన పాఠశాల విద్యాప్రాంతీయ సంచాలకులు విజయలక్ష్మీ

*జనగామ టౌన్, డిసెంబరు7 ప్రభాతవార్త :*

హైదరాబాద్‌కు చెందిన పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు విజయలక్ష్మీ మన ఊరు మనబడి పనుల పరిశీలనలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, నూతన గదుల నిర్మాణంలో భాగంగా విద్యార్థులకు సమీపంలో వేరే చోట తరగతులు నిర్వహిస్తు పనులు త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. అనంతరం అదేప్రాంగణంలోఉన్న ప్రాథమిక పాఠశాల రంగప్ప చెరువు విద్యార్థులతో ఎఫ్‌ఎల్‌ఎన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులచే యాక్టివిటి బేస్ట్‌గా గణిత సామర్థ్యాల పరిశీలనను చేసి పిల్లల ప్రగతిపై సంతృప్తిని వ్యక్తంచేశారు. తరువాత ఎంపీయుపీఎస్ పసరమడ్ల పాఠశాలను సందర్శించి మన ఊరు మనబడి పెయింటింగ్ కార్యక్రమాలను, బానయటరీ ఆఫ్ టాప్స్, టాయిలెట్స్ తదితర పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. పనులు తుదిదశకు చేరుకోవడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. అక్కడినుంచి జనగామ భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా విద్యాధికారి కె.రాముతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై సమావేశంలో భవిత సంటర్లలో కొన్ని కార్యక్రమాన్ని చిన్నచిన్న అభివృద్ధి పనులు చేస్తున్న దాతలు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, జైనరమేష్‌లను సత్కరించారు. విద్యార్థులను ప్రతిరోజు భవిత సెంటర్లకు తీసుకరావాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం అందించేటువంటి సహాయాలను అందుకుని విద్యార్థులు ఆటపాటల్లో, విద్యలో రాణించాలని, అలాగే ఎందరో దివ్యాంగులు గొప్ప వ్యక్తులుగా మారిన క్రమాన్ని వివరించారు. ఈసందర్భంగా డీఈవో రాము మహాత్మా వాల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులైన గంట రవీందర్ టాయిలెట్లు అభివృద్ధికి చేసిన సహాయాన్ని గుర్తించి ప్రస్తావించగా దాతల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ఐఆర్పీలను అభినందించారు. అనంతరం ఆటలపోటీల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళింగరాజు, కోఆర్డినేటర్లు నర్సింహారావు, రాజు, ఎంఈవో భగవాన్, నోడల్ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.




## ఓటరుజాబితాలో ప్రతీ ఒక్కరిపేరు నమోదుచేయాలి

**-ఓటరుకార్డుతో ఆధార్ అనుసంధానం చేసుకోవాలి**

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఐఏఎస్**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు7 ప్రభాతవార్త :*

అర్హతగల ప్రతీ ఒక్కరిపేర్లు ఓటరుజాబితాలో తప్పక నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఐఏఎస్ తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ జాబితా 2023, రూపకల్పన ఓటరు నమోదు, మార్పులు చేర్పులపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ జాయింట్ సీఈవో రవికిరణ్, డీఈవో సిహెచ్.శివలింగయ్యలతో కలిసి బుధవారం స్టేషన ఘన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లాలోని ఈఆర్వో, ఏఈఆర్వోస్ సూపర్‌వైజర్స్, బూత్‌లెవల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఈవో వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికలసంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు సవరణ జాబితా 2023, రూపకల్పనలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటరుజాబితాలో పేర్లు నమోదు చేయడానికి బూత్‌లెవల్ అధికారులు, క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరునమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులనుపరిశీలించి అర్హులకు ఓటుహక్కు కల్పించాలని, విద్యాసంస్థల్లో విద్యార్థులుఅందరూ తమ పేర్లను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితాలో మార్పులు చేర్పులు చేసి తుది ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేయాలని, చనిపోయిన ఓటర్లను జాబితానుంచి తొలగించాలని పేర్కొన్నారు. ఓటరుకార్డుతో ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలని, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరుజాబితా సవరణ మార్పులు చేర్పులపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, అగాహన సద స్సులు చేపట్టాలని ఈఆర్వోస్, ఏఈఆర్వో, బూత్‌లెవల్ అధికారులను ఆదేశిం చారు. ఓటరు నమోదుపై ఎన్నికలబడి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**–ఓటరు అనుసంధానం 88శాతం పూర్తిచేశాం..: జిల్లా కలెక్టర్**

ఓటరు అనుసంధానం 88శాతం పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జనగామ జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో చేపట్టిన కార్యక్రమాల గురించి ఓటరుకార్డును ఆధార్‌లో 88శాతం అనుసంధానం పూర్తిచేసినట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియో జకవర్గంలో అనుసంధానం 93శాతం పూర్తిచేశామని, జిల్లాలో ఓటరు జాబితా నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సంబంధిత



సిబ్బంది రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా నమోదు కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో గ్రామపం చాయతీ, వార్డులు, విద్యాసంస్థలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని కళాజాతులచే అవగాహన సదస్సులు చేస్తున్నామని సీఈవోకు జిల్లా ఎన్నికల ప్రధానాధికారి శివలింగయ్య వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఈఆర్వోస్ మధుమోహన్, రాంరెడినడ, రాధిక, కృష్ణవేణి, స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, శ్రీనివాస్, డీపీ ఆర్వో రాజేంద్రప్రసాద్, ఏఈఆర్వోస్, బూత్‌లెవల్ అధికారులు, బూత్‌సూపర్‌వైజర్లు, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం వార్త

## బస్ సర్వీస్‌ను ప్రారంభించిన మేనేజర్

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త




భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుండి గుంటూరు, ఖమ్మం వేళ్లే సర్వీసును డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి బుధవారం ప్రారంభించారు. బస్ డిపోలో జరిగిన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ప్రారంభించగా అసిస్టెంట్ మేనేజర్ జ్యోష్ను, స్టేషన్ మేనేజర్ సందీప్, డ్రైవర్లు శ్రీనివాస్, కంట్రోలర్ స్వామి పాల్గొన్నారు.

## రోజు వారి ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో రోజు వారి లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని సింగరేణి కోల్ మూమెంట్ డైరెక్టర్ డాక్టర్ అల్విన్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియాలోని గనులలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుటకు రోజుకు 10 వేల టన్నులను ఉత్పత్తి చేయాలని, అదే విధంగా రవాణా చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, డిజిఎం సురేందర్‌రాజు, కేటికే ఓసీపీ 02 ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామ్‌రెడ్డి, అడిషినల్ మేనేజర్ ఎన్ సుబాస్ పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న జీఎస్సార్

రేగొండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త

మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన అసాల రాజీరు ఇటివల చనిపోగా భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాయన వెంట ఇప్పకాయల నర్సయ్య, దగ్గు వెంకన్న, చిలువేరు సాంబయ్య, బొజ్జం రవి పాల్గోన్నారు.



# కంటి వెలుగును విజయవంతం చేయండి

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జిల్లాలోని వైద్య సిబ్బంది పగడ్బందిగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిహెచ్‌సి, పిహెచ్‌సిలలోనే కాకుండా వివిధ మండలాల్లో గల ప్రభుత్వ భవనాల్లో కంటి వెలుగు సెంటర్‌లను నెలకొల్పి కావలిసిన సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పరీక్షలు నిర్వహించిన వ్యక్తులకు సరిపడ కంటి అద్దాలను సమకూర్చుకునే విధంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. అదే విధంగా మున్సిపల్ పరిధిలో జనాబా ప్రాతిపదికన వార్డులో ఏర్పాట్లు చేయాలని సూచించారు. జనవరి 8 నుండి 100 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం, డీసీహెచ్ డాక్టర్ ఆకుల సంజీవయ్య పాల్గోన్నారు.



# మెరుగైన వేతన ఒప్పందం సాధించుకుందాం

భూపాలపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందంను సాధించుటకు డిసెంబర్ 9న గనులలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. బుధవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30న కోల్‌కత్తాలో జరిగిన 11వ వేజ్‌బోర్డు సమావేశంలో యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ బీఎంఎస్ సమావేశంను బహిష్కరించటం జరిగిందని అన్నారు. డీఈపీ గైడ్‌లైన్స్‌కు సంబంధం లేకుండా అధికారుల జీతాల ప్రస్తావనతో సంబంధం లేకుండా కార్మికుల 11వ వేతన ఒప్పందం అమలు చేయాలని, నాలుగు జాతీయ కార్మిక సంఘాల డిమాండ్ల మేరకు డిసెంబర్ 9న గనుల వద్ద నిరసన కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయం ముందు చేపట్టిన ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పాండ్రాల మల్లేష్, ఎండి యూసుఫ్, దామోదర్‌రావు, రఘుపతిరెడ్డి, మొగిలి, కటకం శ్రీనివాస్, సదనందం, లక్ష్మణ్, బుచ్చయ్య పాల్గోన్నారు.



# బీజేపీలో పలువురి చేరిక

కాటారం, డిసెంబర్ 07, ప్రభాతవార్త

కాటారం మండలం చింతకని గ్రామంలో పలువార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్ మహిళలలో సమావేశం జరిపి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 30 మంది బీజేపీ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, ఉడుముల విజయరెడ్డి, నడిగోటి శ్రీవాణి, ఉడుముల వెంకట్‌రెడ్డి, ముక్కెర కేశవ్, వెంకటేశ్వర్, సంతోష్, సతీష్, లక్ష్మి పాల్గోన్నారు.



# ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

రాయపర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో డిసెంబర్ 9, 10, 11న జగిత్యాలలో జరగబోయే ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి వడ్డే శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దే ఏకైక స్టేడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ కాబట్టి అందరు కూడా ఈ యొక్క రాష్ట్ర మహాసభల్లో పాల్గొని రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ బెల్లం కార్తిక్, నగర సంయుక్త కార్యదర్శులు శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీహరిహర పుత్రుని సేవలో తూర్పు ఎమ్మెల్యే



**పోచమ్మ మైదాన్, డిసెంబరు 7 ప్రభాతవార్త** గ్రేటర్ వరంగల్‌జిల్లా తూర్పు నియోజకవర్గంలోని శ్రీసాయిబాబా దేవాలయం వద్దగల తంగెళ్ల వెంకన్న నివాసంలో జరిగిన మహాపడిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై శ్రీహరి హర పుత్ర అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాల తోపాటు మహాపడిపూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి శరణుఘోషలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మహాపడిపూజలో పాలొన్న గురుస్వాములకు, అయ్యప్పస్వాములకు స్వయంగా ఎమ్మెల్యే నరేందర్ భిక్షను వడ్డిం చారు. నాయకులు, కార్యకర్తలు, అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుని కుటుంబ సభ్యులకు సునీల్‌రెడ్డి పరామర్శ



**కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పురుషోత్తం మల్లయ్య కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బజేపి నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈపరామర్శలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సకినారం శ్రీహరి, నాయకులు వేముల ఇంలగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల ఇళ్ల లబ్దిదారులతో సమావేశం



**మొగుళ్లపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని వేములపల్లి గ్రామంలో రెండు పడకల ఇళ్ల లబ్దిదారులతో బుధవారం సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నిర్మాణం మధ్యలో ఆగిన డబుల్ బెడ్‌రూం ఇళ్లని మండల ప్రత్యేకాధికారి సునీత, జెడ్పీటీసీ జోరుక సదయ్య పరిశీలించారు. అనంతరం లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. నిర్మాణానికి అవసరమైన పుండింగ్‌లో ఉన్న డబ్బులను లబ్దిదారులకి అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని లబ్దిదారులు కాంట్రాక్టర్ కమిటీ సభ్యులకు సహకరించి సమన్వయంతో తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణవేణి, పిఆర్ ఏఈ రమేష్ బాబు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంఎమ్మెల్యే పరామర్శ



**రేగొండ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ సర్పంచ్ కట్ల రాణిమదుసూదన్‌రెడ్డి మాతృమూర్తి సుగుణమ్మ ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బుధవారం ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అంకం రాజేందర్, రాజు, చల్లగురుగుల సుదర్శన్, దేవేందర్, మనోహర్, గంట గోపాల్ పాల్గోన్నారు.

## మృతుల కుటుంబాలను పరమార్శించిన బిజెపి శ్రేణులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 07:**

మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సాక్షి రిపోర్టర్ తల్లి, గొడిశాల లక్ష్మయ్య అనే మరో వ్యక్తి మరనించగా వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజక వర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బుదవారం వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాడ సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల బిజేపి అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, మండల నాయకులు శ్రీమతి మధుకర్ గౌడ్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి, ఆడెపు శ్రీవర్ధన్, దండ దేవేందర్ రెడ్డి, పెరుగు మదు, గొడిశాల వినయన గౌడ్, కొమ్మిడి శ్రావణ్ గౌడ్, గొడిశాల అర్జున్, వెంకటరమణ, వంశీ వర్ధన్, ప్రవీణ్, శ్రవణ్, అరవింద్ పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల కూలీ రేట్లు వేతనాలు పెంచాలి




**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో హమాలీ ఇతర కార్మికుల రేట్ల ఒప్పందం ఈనె 21వ తేదీతో ముగుస్తున్నందున పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికులు మరియు తదితర కార్మికుల కూలీ రేట్లు వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం నర్సంపేటలోని పాకాల సెంటర్ నుండి ప్రదర్శనను ప్రారంభించి ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లి హమాలీ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా పాత కూలీ రెట్ల, వేతనాలపై 50 శాతం కూలీ రెట్లను పెంచాలి, 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికులకు 5 వేల రూపాయల పింఛన్ నెలకు ఇవ్వాలి, హమాలీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, వలస కార్మికులకు ఇక్కడ అమలవుతున్న హమాలీ కూలీ రేట్లను చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కార్మిక చట్టాల సవరణను విరమించుకోవాలి, 8 గంటల పని దినాన్ని అమలు చేయలి, ప్లాస్టిక్ సంచులను నిషేదించాలి, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డివోకి సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడం మల్లేశం, కార్మికులను ఉద్దేవించి పై డిమాండ్లతో మాట్లాడటం జరనిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రుద్రారం ఎల్లన్న, జిల్లా నాయకులు చింతం యాకన్న, రొట్టె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, పోషోలు పుల్లన్న, మెరుగు జనార్ధన్, బొల్లిన రమేష్, లక్ష్మన్న, జన్ను రాజు, బాస రాజేందర్, గాదం రవి, ఈర్ల రాజు, చిరంజీవి, రాజు, గుగులోతు రవి, రాజు, వీరన్న, కిషన్, భాస్కర్, పోషన్న, రవి, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి



**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు రిటైర్మెంట్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ బుధవారం మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు సత్యవతి రాథోడ్‌ని మహబూబాబాద్‌లోని వారి నివాసం లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (టీఆర్ఎస్‌కెవి) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి ఆశీస్సులతో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గౌరవ ప్రదమైన పిలుపు మరియు ఉద్యోగులతో పాటు వేతనంలో 30 శాతం పిఆర్సి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐసిడిఎస్ లో కేంద్ర ప్రభుత్వ స్కిమ్ వర్కర్స్ పేరుతో పని చేసిన ఉద్యోగులతో సమానంగా జాబ్ చార్జ్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య టీచర్స్‌గా పనిచేస్తూ ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణీ, బాలింత స్త్రీలు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు సేవలందిస్తున్నామని, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తామని తెలిపారు. ఐసిడిఎస్ లో సుదీర్ఘకాలంగా వయోభారం, అనారోగ్యాలతో ఇటీవల కాలంలో చాలామంది మరణించారని ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియామకాలు చెపట్టాలని వారు రోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.కృష్ణకుమారి, రాష్ట్ర నాయకురాలు వి.రమాతార, లీలావతి, శ్యామల, గొర్రె రాధ, బత్తిని శిరీష, జే.మంగమ్మ, రమణ, ఉమ, నసీమా, సునీత, సత్య వేద, జ్యోత్స్న, అనిత, రజిత, కోమల, సంపూర్ణ, స్వప్న, జ్యోతి, జయలక్ష్మి, స్వరూప రాణి, నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పట్టణంలోని దర్మశాస్తా అయ్యప్పదేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఏర్పాటు చేసిన మండల పూజా మహోత్సవంలో 23వ రోజు మొదలుకొని అన్నా దాతలు దొడ్డ ఉపేందర్ అనసూయల కుమారుడు వేణు, స్వప్న కుమారుడు ఆర్యన్ జన్మదినం, కోలేటి వరప్రసాద్ మాధవి, మునిగాల వెంకటరెడ్డి, పద్మ ఒద్దుల కరుణాకర్‌రెడ్డి కవిత కాల సంపత్ పద్మ, కేతిడి అశోక్‌రెడ్డి భవానిల కుమారుడు ప్రశాంత్‌రెడ్డి, మోతె సుదర్శన్‌రెడ్డి, సునీత కుమారుడు ప్రణయ్ రెడ్డి, శృతి భూక్య రమేష్ రజిత గురజాల గ్రామ అయ్యప్పస్వాములు యాదగిరి గురుస్వామి బృందం సముద్రాల సుధాకర్, జమునలకు ఆలయ చైర్మన్ నూతన వస్త్రాలు బహూకరించి మాలాదార స్వాములకు బిక్ష నిర్వహించారు. మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్‌గుప్తా, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మానారాయణ, బీరం రవీందర్‌రెడ్డి, దొడ్డ రవీందర్, వేణుగుప్తా, మనోహర్, చెంచారావు, కపిల్ పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులను పరమార్శించిన కొండేటి శ్రీధర్



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 07:**

వర్తన్నపేట నియోజక వర్గంకు చెందిన వివిద కారణాలతో అనారోగ్యానికి గరైన బిజెపి శ్రేణులను వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ బుదవారం ఎంజిఎం లో చికిత్స పొందుతున్న వారిని సంధర్శి ంచి పరమార్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాల్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు నవీణ్ కుమార్, రాజు, రాము, విజయ్, పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రలో భాగమే కవితక్కపై కేసు

### -టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రలో బిజెపి అధికారంలోకి రావాలని రాజకీయ కుట్రలో భాగమే తెలంగాణ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితక్కపై కేసులు పెడుతున్నారని టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడానికి బిఆర్ఎస్ పార్టీని ప్రకటించిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఈడీ, ఐటీ, సిబిఐ దాడులు పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బిజెపి ఇలాంటి కుయుక్తులు పన్నుతుందని కవితక్కపై దురుద్ధేశంతో కూడిన కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో బిజెపి చేస్తున్న రాజకీయ కుట్రలను వ్యతిరేకించలేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేమని అన్నారు. దేశంలో నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఎదుగుతున్న తీరును ఓరువలేఖనే బిజెపి ఇలాంటి కుట్రలు చేస్తోందని ఇది ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రులను ప్రభుత్వాన్ని కార్మిక వర్గం కాపాడుకుంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌కేవి జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మినారాయణ, గుండె బోయిన కొమురయ్య, ప్రసాద్, శ్రీను, చిన్నారి రాములుపాల్గొన్నారు.

## రైతులకు పర్యావరణంపై అవగాహన సదస్సు

**నర్సంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని దాసరిపల్లె గ్రామంలో బుధవారం కర్టేవ అగ్రిసైన్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు పర్యావరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కొర్టేవ అగ్రిసైన్స్ ప్రతినిధి టిడిజియం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పంటలకు పురుగు మందులనుమెలుకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఈ వేణుగోపాల్, ఎస్ఐఓ శ్రీరాం రెడ్డి, యండిఓ శ్రీనివాస్ రెడ్డి, రైతులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దాసరి బుచ్చి రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# త్వరలో మానుకోటకు సిఎం రాక

**- మెడికల్ కళాశాల, కలెక్టరేట్ పనులను త్వరగా పూర్తి చేయాలి**
**- సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం**
**- రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్**

*మహబూబాబాద్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
త్వరలో మహబూబాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కార్యాలయాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు బిందు, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సిఎం చేతుల మీదుగా మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కళాశాల ప్రారంభించబోతున్నామని, ఇప్పటికే మెడికల్ కళాశాలలో 100 ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. అలాగే కళాశాలకు వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, దీంతో జిల్లాలో కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తనేశ్వర్, సూర్యనారాయణ, సుధాకర్, ఖుర్షీద్, పాల్గొన్నారు.

**........... సీతారామ ప్రాజెక్టుతో సస్యశ్యామలం**
జిల్లాలోని దోర్నకల్ మండల కేంద్ర శివారు ప్రాంతంలోని మున్నేరు వాగుపై నిర్మించిన సీతారామ ఎత్తిపోతల కెనాల్ బ్రిడ్జి పనులను జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు, జిల్లా కలెక్టర్ ఆంగోతు బిందుతో కలిసి రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్ట ద్వారా గోదావరి నీటిని ప్రజలకు అందించాలని, ఈ ప్రాంతంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, స్వాతి బిందు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందొద్దు

**- రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళన చెందకుండా ఉండాలని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 నెలల పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు చేపట్టనున్న ప్రేరణ సదస్సుల ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యతోనే గౌరవం లభిస్తుందని, అందుకే విద్యతో పాటు మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు బిందు, సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్‌తో పాటు నాయకులు మూల మధుకర్ రెడ్డి, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# యువతకు విద్యార్థి దశ కీలకం

**- ఆర్టీఐ కమీషనర్ డా॥ శంకర్ నాయక్**

*మరిపెడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
యువతీ యువకులకు విద్యార్థి దశ కీలకమని ఈ దశలోనే తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డా॥ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రేమలత అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే తాము ఎంచుకొన్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి మార్గంలో పయనించి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అప్పుడే చదువు నేర్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు పేరొస్తుందన్నారు. సమాచార హక్కును ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులు తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.




# త్వరలో 10 ఎకరాల స్థలంలో జిల్లా కోర్టు నిర్మాణం

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలో అతి త్వరలో సుమారు 10 ఎకరాల స్థలమును నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణం కొరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి. మాధవి దేవి జిల్లా కలెక్టర్ కె. శశాంకను ఆదేశించగా అందుకు జిల్లా కోర్టు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి. వసంత్‌పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, డిఎస్పీ సదయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవి కుమార్, ప్రధాన కార్యదర్శి సంద కృష్ణ, తహశీల్దారు నాగభవాని, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, పిపిలు, ఎజిపిలు, కోర్టు సిబ్బంది, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.



# ఆపరేషన్ చేయకుండా నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలి

**- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్**

*మహబూబాబాద్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
జిల్లావ్యాప్తంగా వివిధ మండలాలలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు గర్భిణీ మహిళలకు ప్రసవ సమయంలో ఆపరేషన్ చేయకుండా నార్మల్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమా గౌరి, అంబరీష, వెంకట్రాములు, వివిధ మండలాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**- పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంక బద్రీ నారాయణ**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని



పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంక బద్రీ నారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులు త్వరితగతిన చేపట్టాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సంతోష్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు కల్లెం వెంకట్ రెడ్డి, రాంజీ, పాల్గొన్నారు.

# వాసవీ కుటుంబ సంరక్షణ పథకం సభ్యులకు వరం

**- వాసవీ క్లబ్ మండలాధ్యక్షులు వి. వేణుమాధవ్**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త:*
వాసవి క్లబ్‌లో సభ్యులుగా ఉన్నవారికి ఏదైనా ప్రమాదం జరిగితే వాసవీ కుటుంబ సంరక్షణ పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతుందని, వాసవీ



క్లబ్ మండలాధ్యక్షులు వి. వేణుమాధవ్ తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రానికి చెందిన కొత్తూరు గాంధీ మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈ పథకం ద్వారా బుధవారం చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి బెల్లి మురళి, కోశాధికారి బి. కామేశ్వరరావు, మంచాల విజయ్ కుమార్, కిషోర్ కుమార్, శ్రీనివాస్, వైద్యానంద్, మాలె యోగేశ్వరరావు, వేమిశెట్టి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొత్త సోమన్న, లక్ష్మి కాంతారావు, గిరిధర్ గుప్తా, శ్రీరాం ప్రసాద్, ఉమా మహేశ్వరరావు, కష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచెయ్యాలి

*బయ్యారం డిసెంబరు7 ప్రభాతవార్త:*
బయ్యారం ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చెయ్యాలని పివైఎల్ జిల్లా కార్యదర్శిపైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. బుధవారం పివైఎల్ నాయకత్వంలో వైద్యాధికారికి వినతి పత్రం ఇచ్చారు.ఎంపిహెచ్ఎంఎ ఎంపిఎంవోలెప్రసీ)ఎస్టీ డబ్ల్యూ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తక్షణమే భర్తీచెయ్యాలన్నారు.ఇప్పటికే జిల్లాలో అనేక వ్యాదులు వస్తున్న తరుణంలో ఈప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించాడు .జిల్లాలోని వివిద ప్రాదమిక ఆరోగ్యకేంద్రాలలో ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీచెయ్యాలని ఈనెల 10న జిల్లా కలెక్టర్‌కు వినపత్రం ఇవ్వనున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి తెలిపారు పిహెచ్‌సి లో వైద్యాది కారికి వినతి పత్రం ఇచ్చిన వారిలో బత్తుల దనంజయ్య, వట్టం సురేష్,సర్వేస్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## తెలంగాణ క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్, మీదికొండ గ్రామాలలోని తెలంగాణ క్రీడాప్రాంగణం, నర్సరీ, పల్లెప్రకృతి వనాలు పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడ ప్రాంగణాలు వినియోగంలోకి తేవాలని అన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ తప్పక చేయాలన్నారు. పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్స్, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు సంరక్షించి మెయింటెనెన్స్ చేయాలన్నారు. గ్రామాల్లో తడి చెత పొడిచెత్త సేకరణ, గ్రామాల పరిశుభ్రత, పచ్చదనం, పారిశుధ్యం, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. హైవేల వెంబడి మల్టీలేయర్ ఎవెన్యూప్లాంటేషన్ మెయింటెనెన్స్ చేయాలన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించాలని నాటిన మొక్క ఎండిపోతే దాని స్థానంలో మరోమొక్కను నాటాలని ప్రతీ మొక్కకు ట్రీగార్డు ఉండేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, ఎంపీడీవో కృష్ణ, ఏపీవో సుధీర్‌కుమార్, సర్పంచ్‌లు కందుల శ్రీలత, శ్రీనివాస్, నాగరబోయిన మణెమ్మ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అనురాధ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బెదిరింపులు నిర్బంధాలు పేదల పోరాటాలను ఆపలేవు

*లింగాలఘణపురం, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

నిరుపేద ఇండ్ల స్థలాల కోసం అనేక ఏళ్లుగా ఎదురుచూసి విసిగి వేసారి ప్రభుత్వం మీద అధికారుల మీద ఆశలు వదులుకుని ప్రత్యక్ష పోరాటాల్లోకి వస్తున్నారని, వారిని దౌర్జనయంగా అణచివేసే ప్రయత్నం చేయడం అత్యంత నీతిమాలిన చర్య అని ప్రసాద్ అన్నారు. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి అనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు ఇంటిస్థలాలకోసం వ్యవసాయ కారినమకసంఘం ఆధ్వర్యంలో చదును చేసుకుంటుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారని తెలుసుకుని ఆ భూపోరాట కేంద్రాన్ని బుధవారం ప్రసాద్ సందర్శించారు. అనంతరం పేదలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వం పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, మూడుఎకరాల సాగుభూములు ఇస్తానని వాగ్దానం చేసి ఎనిమిదేళ్ల గడిచినా దాన్ని నిలబెట్టుకోలేక కొత్తకొత్త పథకాన్ని మళ్లీ మళ్లీ ప్రవేశపెడుతూ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను పలుకుబడి కలిగినవారు ఆక్రమించుకుంటుంటే పట్టించుకోని ప్రభుత్వం పేదలు ఆక్రమించుకుంటుంటే మాత్రం ఎక్కడాలేని చట్టాలు గుర్తుకొస్తాయని విమర్శించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఈ భూపోరాటాన్ని ఆపేది లేదని అన్నారు. అనంతరం భూమిని చదును చేస్తున్న పేదలను ఆపేందుకు వచినచన స్థానికపోలీసులకు పేదలకు మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, ప్రజలకు మద్దతుగా నిలిచిన నాయకులను పోలీసులు అరెస్టుచేసి తీసుకెళ్లగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రజలునా యకులు హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయకా ర్మికసంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, ఉపాధ్యక్షులు గంగాపురం మహేందర్, సాంబరాజు దుర్గాప్రసాద్, గోసంగి శంకరయ్య, పాల్గొన్నారు.



## కల్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో అవకతవకలపై కలెక్టరేట్‌లో సర్పంచ్ వినతి

*లింగాలఘణపురం, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

లింగాలఘణపురం మండలం కల్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం పంపిణీ విషయంలో దళిత మహిళ సర్పంచ్ అయిన తనను అవమానపరిచే విధంగా తాను లేకుండా కొంతమంది లబ్ధిదారులను ఎంపికచేసినట్లు, ఆ జాబితా వలన అసలైన లబ్ధిదారులను కాకుండా అనర్హులను ఎంపికచేసినట్లు కలెక్టరేట్ అధికారికి బుధవారం వినతిపత్రం అందచేసినట్లు కల్లెంగ్రామసర్పంచ్ సర్పంచ్ తిప్పారపు వీరమ్మ తెలిపారు. అనంతరం వీరమ్మ మాట్లాడుతూ మంగళవారం గ్రామంలో నిర్మించిన రెండుపడక గదుల లబ్ధిదారుల ఎంపిక చేయడంలో గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు ఇందులో భాగంగా తహసీల్దార్ గ్రామంలోని 17మందితో కమిటీని ఏర్పాటు చేసి వారి సహకారంతో లబ్ధిదారులను ఎంపికచేసే క్రమంలో నిజమైన కొందరు లబ్ధిదారులను కాకుండా అనర్హులను ఎంపిక చేయడం తాను గమనించానని తెలిపారు. అందులో భాగంగా నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని తెలిపినప్పటికీ, దానికి కారణం చెప్పమని కోరినప్పటికీ దళిత సర్పంచ్‌నైనా తనను లెక్కచేయకుండా తప్పులతో కూడి జాబితాను సిద్ధంచేసి జిల్లా కలెక్టర్ ద్వారా లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు ఇప్పిస్తానని ఏకపక్షంగా గ్రామ ప్రజలకు చెప్పి వెళ్లారని ఆరోపించారు. కాగా, తనను పట్టించుకోకపోవడంతో సభనుంచి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈవిషయాలను పరిగణలోకి తీసుకుని నిజమైన అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వచ్చేవిధంగా తహసీల్దార్‌ను ఆదేశిస్తారని, అలా జరగని యెడల తన సర్పంచ్ పదవికి రాజీనామా చేసి న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు లబ్ధిదారుల ఎంపికవిషయంలో పారదర్శకంగా జరగాలని, దరఖాస్తుదారులను ఏ కారణం చేత తొలగిస్తున్నారో తహసీల్దార్ గ్రామసభలో వివరిస్తూ మరోసారి గ్రామసభ నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేలా తహసీల్దార్‌ను ఆదేశించాలని కోరారు.



## హింసలపట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక దినోత్సవాల్లో భాగంగా సఖి ఓఎస్‌సి జనగామ జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు హింసల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోగుల సారంగపాని పాల్గొని బాలికలందరూ సమస్యలపట్ల అవగాహన కలిగి వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఉమెన్ మహిళా సాధికారతపై డ్రాయింగ్, ఉపన్యాస పోటీలను పాఠశాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మీ, సఖి అడ్మినిస్ట్రేటర్ రేణుక, బాలల పరిరక్షణ విభాగం అధికారి స్వప్నరాణి, కౌన్సిలర్ పవిత్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమురయ్య, కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## 119 ఎకరాల భూదాన్ భూములు దళితులకే పంచాలి

*రఘునాథపల్లి, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

భూదాన్ భూములు 60ఎకరాలు కాదు 119ఎకరాలు అని మేకలగట్టు గ్రామానికిచెందిన దళితులు అన్నారు. బుధవారం మేకలగట్టు గ్రామానికిచెందిన దళితులు జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య భూదాన్ వినోబా 1975సంవత్సరంలో సర్వేనంబర్ 206లో గల 119ఎకరాలు గల భూదాన్ భూమిని దళితులు సేద్యం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు రియల్టర్లు ఆ భూమిని ఆక్రమించుకున్నారు. దీంతో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు వాపోయారు. ప్రభుత్వం స్పందించి దళితులకే భూదాన్ భూమి చెందాలని అలాగే అప్పటి వారసులైన దళితులకే మొత్తం భూమి చెందాలని వారు అన్నారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో తెరాస ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ముక్క పరశురాములు, ఉపసర్పంచ్ కొలిపాక సుధాకర్, ఇల్లెందుల రవి, ముక్క ప్రభాకర్, ముక్క ఎల్లస్వామి, నరేందర్, నరసింగరావు, వెంకటయ్య, అబ్బసాయిలు, వెంకటేశ్, మల్లయ్య, లక్ష్మయ్య, ఆనందం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సాగునీరు విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి

*రఘునాథపల్లి, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

మండలంలోని ఇబ్రహీంపురం పెద్దచెరువు ఆయకట్టుకు రబీలో వరిసాగు చేపట్టేందుకు నీరు విడుల చేయాలని గ్రామపెద్దలు, రైతులు బుధవారం తహసీల్దార్ ఎండి.అన్వర్‌కు వినతిపత్రం అందచేశారు. చెరువులో పుష్కలంగా నీరు ఉండి అలుగు, కింద ఉన్న 250ఎకరాల ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు. తమ వినతికి తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని రైతులు తెలిపారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన వారిలో దొరగొల్ల యాదగిరి, మేకల శంకరయ్య, దామెర వెంకన్న, దొరగొల్ల కుమార్, సత్తయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, డిసెంబరు7 (ప్రభాతవార్త) :*

మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు కూటికంటి రాంబాబు అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య రాంబాబు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మడ్లపల్లి సునీత రాధాకృ ష్ణ, ముసిపట్ల విజయ్, తిప్పారపు రమ్య, కేమిడి రమ్యరాజు, దొనికెల రమాదేవి, జిట్టబోయిన రాజు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, గ్రామ స్థులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.






## విద్యుత్ సేవలను సక్రమంగా అందించాలి

**కేసముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

విదు ్యత్ సేవలను వినియోగదారులకు సక్రమంగా అందించడమే విదు ్యత్ ఉద్యోగుల ప్రథమ లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ పి.సత్యనారాయణగౌడ్ అన్నారు. కేసముద్రం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు. ఎన్పీడిసిఎల్ పరిధిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది వినియోగదారులకు సేవలను అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. టిఎస్ఇఆర్‌సి రెగ్యులేషన్ చట్టం 5/2016లోని షెడ్యూలు 2 ప్రకారం నిర్దేశించిన పౌర సేవాపత్రం ఆధారంగా వినియోగదారులకు సేవలందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో లోపం ప్రదర్శించిన అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఫోరం దృష్టికి ఇప్పటి వరకు 900 మంది వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు చేయగా 810 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. సమస్యలకు బాధ్యులైన అధికారులు, సిబ్బందికి రూ.6 లక్షలు జరిమానాగా వసూలు చేసి వినియోగదారులకు అందజేసినట్లు తెలిపారు. విద్యుత్ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు చేయవచ్చు న్నారు. మీటర్ రీడింగ్‌ల విషయంలో అపోహలు అవాస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు తిరుమలరావు, చరణ్‌దాస్, నరేందర్, జిల్లా ఎస్ఇ జె.నరేష్, డిఇ పి.విజయ్, ఎడిఇ శ్రీనివాస్, ఎఇలు శేఖర్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయ భవనం నిర్మించాలి

**కేసముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

కేసముద్రంలో శాఖా గ్రంథాలయ నిర్వహణకు నూతన భవనం నిర్మించాలని గ్రంథాలయాధికారి అభిషేక్‌చారి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం డిప్యూటీ తహసిల్దార్ సాంబశివుడుకు వినతిపత్రం అందజేసాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం స్థానికులైన తేరాల వెంకటయ్య, తేరాల కృష్ణమూర్తిలు గ్రంథాలయం కొరకు 108 గజాల స్థలాన్ని కేటాయించి వివేకానంద గ్రంథాలయ కమిటి వారి పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగా విరాళాలు సేకరించి భవనం నిర్మించారని ఆనాటి నుండి ఇప్పటి వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ భవనం శిథిల దశకు చేరినందున కొన్ని అవాంతరాల కారణంగా మరమ్మతుల పనులు జరగడం లేదన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ భవనం ఉన్న స్థలం వివేకానంద గ్రంథాలయ కమిటి పేరు మీద ఉన్నందున నూతన భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరయ్యే పరిస్ ్థితి లేద న్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులను కూడా కలిసి ఈ విషయం వివరించి డాక్యుమెంట్లు అందజ ేసినట్లు చారి తెలిపారు..




## తహసిల్దార్‌ను సన్మానించిన మండల సాధన సమితి

**కేసముద్రం (ఇనుగుర్తి), డిసెంబర్ 7, ప్రభాతవార్త**

కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండల తొలి తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దిల్వార్ మహ్మద్ అబేద్‌అలీని మండల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సనా ్మనించారు. మండల ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మండల ఉద్యమ కారులకు అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేసారు. మూడు దశాబ్దాల కల, 8 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం అనంతరం ఇనుగుర్తి మండలంగా ఏర్పడిందని, ఈ ఉద్యమంలో భాగస్వాములైన ప్రజాసంఘాలు, కుల సంఘాలు, అధికార, అనధికార ప్రతినిధులు, రాజకీయ పార్టీల వారికి, అదేవిధంగా సహకరించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇంకా మండల సాధన కొరకు పోరాడిన అనేక మందికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, వజినపల్లి శ్రీధర్, నాగెల్లి సుధీర్, బందారి వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, అనుమాండ్ల సోమిరెడ్డి, గడ్డం అయోధ్యారాములు, గడుదుల గణేష్, బైరు ఉపేందర్, శీలం యాకుబ్‌రెడ్డి, ఏసు, సంతోష్, నర్సయ ్య పాల్గొన్నారు.



## పార్టీ పటిష్టతకోసం కలిసి పనిచేయాలి

### -మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, డిసెంబరు7 ప్రభాతవార్త :**


నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకోసం అందరు కలిసి పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెరాస పార్టీ పటిష్టతకోసం ప్రజలతో కలిసి నాయకులు అంతా సమన్వయంతో పనిచేయాలని, మహబూబాబాద్‌లో సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం, జిల్లాపార్టీ కార్యాలయం ప్రారంభోత్స వానికి తరలిరావాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతీ 150మందికి ముగ్గురు చొప్పున కమిటీ వేయాలని అన్నారు. సీఎం కేసీఆర్ 20కోట్ల నిధులతో కమ్యునిటి హాళ్లకోసం ఖర్చు చేద్దామని అన్నారన్నారు. గతంలో మంజూరైన పనులు త్వరగా పూర్తిచేయాలని, గ్రామాల్లో సీసీ, బీటీరోడ్ల ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలన్నారు. మూడు నాలుగునెలల్లో మరోసారి నిధులు, ఇండ్లు వస్తాయని గ్రామంలో అర్హులైన ఇండ్లులేని వారి జాబితా తయారు చేయాలని అన్నారు. అనంతరం మండలకేంద్రంలోని పాలకుర్తి పాలిక్లినిక్ ఫేమస్ బేకరీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్,పార్టీ అధ్యక్షుడు నవీన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



## అర్చకుల కుటుంబానికి ఆర్థికసాయం

**జఫర్‌గఢ్, డిసెంబరు7 ప్రభాతవార్త :**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలోగల మల్లికార్జునస్వామి దేవాలయంలో అర్చకులుగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన నమిలిగొండ నివాసి ఉగ్రడండి చంద్రమౌళిశర్మ తిమ్మంపేట గ్రామానికి అర్చకుడిగా సేవలను అందించి మృతిచెందారు. ద్వాదశ దిన కర్మకు హాజరైన కుటుంబ సభ్యులను గ్రామసర్పంచ్ మంద మల్లేశ్ పరామర్శించి తనవంతు సాయంగా 50కేజీల బియ్యం, రూ.5వేల నగదును సహాయంగా అందచేశారు. వీరితోపాటుగా గ్రామ శాఖ మండలనాయకుడు రాకేష్ తదితరులు పరామర్శించారు.



## 9 నుండి షూటింగ్‌బాల్ క్రీడలు

**కేసముద్రం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి 41వ సీనియర్స్ షూటింగ్ బాల్ క్రీడలను ఎలాంటి




లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు సహకరిస్తామని ఎంపిపి ఒలం చంద్రమోహన్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డిలు అన్నారు. ఈనెల 9 నుండి మూడు రోజుల పాటు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించనున్న ఈ క్రీడోత్సవాల వాల్‌పోస్టర్లను వారు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి మంజుల వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, పట్టణ అధ్యక్షుడు వీరునాయక్, మాజీ సర్పంచ్ హరీష్, దుర్గేష్ పాల్గొన్నారు.

## బోరింగ్‌తండాలో బెల్లం పానకం ధ్వంసం

**గూడూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడ మండలం బోరింగ్ తండాలో బుధవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా గుడుంబా స్థావరాలపై దాడులు జరిపి వ్యవసాయభూముల్లో పాతి పెట్టి ఉంచిన డ్రమ్ముల్లో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు.



ఇందుకు బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## బోనం మోసిన మంత్రి యెర్రబెల్లి

**తొర్రూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని ఫత్తేపూర్ గ్రామంలో చేపట్టిన దుర్గామాత విగ్రహప్రతిష్టాపనోత్స వంలో పాల్గొన్న పంచాయత్‌రాజ్ శాఖ మ ంత్రి యెర్రబెల్లి దయాకర్‌రావు అమ్మవారికి బోనం సమర ్పించారు. ఈ మేరకు భక్తులతో కలిసి బోనం నెత్తిన మోసుకెళ్లిన మంత్రి దుర్గమ్మ తల్లికి ప్రత ్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి సంబురాల్లో పాల్గొన్నారు. మంత్రి వెంట ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందొద్దు

**– రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్**




మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ప్రభాతవార్త: విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళన చెందకుండా ఉండాలని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 నెలల పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు చేపట్టనున్న ప్రేరణ సదస్సుల ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యతోనే గౌరవం లభిస్తుందని, అందుకే విద్యతో పాటు మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ ఆంగోతు బిందు, సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్‌తో పాటు నాయకులు మూల మధుకర్ రెడ్డి, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ చేయకుండా

## నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలి

**జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్**



మహబూబాబాద్, ప్రభాతవార్త: జిల్లావ్యాప్తంగా వివిధ మండలాలలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో వైద్యధికారులు గర్భిణీ మహిళలకు ప్రసవ సమయంలో ఆపరేషన్ చేయకుండా నార్మల్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమా గౌరి, అంబరీష, వెంకట్రాములు, వివిధ మండలాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీహరిహర పుత్రుని

## పడిపూజలో ప్రదీప్‌రావు దంపతులు

**పోచమ్మ మైదాన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్‌జిల్లా తూర్పు నియోజకవర్గంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సహిత శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహాపడిపూజకు ముఖ్య అతిథులుగా ఎర్రబెల్లి రేణుక-ప్రదీప్‌రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం స్వాములకు స్వయంగా భిక్ష వడ్డించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ అయ్యప్పస్వామి పడిపూజసేవలో మేయర్ దంపతులు





**పోచమ్మ మైదాన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని, అభివృద్ధిలో నగరం దేశంలోనే మొదటిస్థానంగా నిలువాలని మనసార కోరుకుంటూ పవిత్రమైన బుధవారం రోజున రామన్నపేటలోని వారి నివాస గృహంలో గ్రేటర్ వరంగల్‌నగర మేయర్ గుండుసుధారాణి, ప్రభాకర్ దంపతులు శ్రీ అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ శ్రీ అయ్యప్పస్వామి భక్తులు మాలధారణ గావించి నలభై ఒక్కరోజులపాటు కఠినమైనటువంటి దీక్షలు చేపట్టిన అనంతరం ఇరుముడి కట్టుకుని శబరిమలై వెళ్లి శ్రీ అయ్యప్పస్వామికి మొక్కులు సమర్పించడం జరుగుతుంది. స్వాములతో కలిసి అయ్యప్పస్వామి ఆశీస్సులతో గురుస్వాముల ఆశీర్వాదాలతో మహాపడిపూజ నిర్వహించడం అలాగే వారికి సేవ చేసుకునే అవకాశం లభించడం ఎంతో అదృష్టమని వారు తెలిపారు. పూజా కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, టీపీబీఎస్ శ్రీకాంత్, గురుస్వాములు బత్తిని సుభాష్, రుద్రశ్రీనివాస్, కొల్లూరి యోగానంద్, రాచర్ల జగన్, శ్రీరామోజు వెంకన్న, శ్రీరాముల సురేష్, చిట్యాల మధు, మణికంఠ శ్రీనివాస్, ఆసం సతీష్, కత్తి ఎల్లగౌడ్, మల్లేశం, హోటల్‌రవి, గద్వాల వెంకటేశ్వర్లు తోపాటు అయ్యప్పస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# దేహదారుఢ్య పరీక్షలకు పటిష్ట ఏర్పాటు

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:** స్టయిఫండరీ పోలీస్ కానిస్టేబుల్ సబ్ ఇన్స్పెక్టర్ల భాగంగా నిర్వహింబడే దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. వేహదారుఢ్య పరీక్షలు నిర్వహింబడే కేయూ మైదానంలో పరీక్షల ఏర్పాట్లు పై పోలీస్ కమిషనర్ అధికారులతో క్షేత్ర స్థాయిలలో పరిశీలించారు. ఆ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 3 తారీక్ వరకు దే హదాఢ్య పరీక్షలు జరుగనున్నాయి. హన్మకొండ లలోని కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించే ఈ పరీక్షలకు ఉభయ వరంగల్ జిల్లా నుండి 24,612 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. వీరిలో పురుషులు 19,651మంది మహిళలు 4961 మంది ఉన్నారు. ఉదయం 5 గంటలకు ఈ పరీక్ష ఆరంభమవుతాయి. వేర్వేరు తేదీల్లో 1,250 మంది చొప్పున పురుషులు మహిళలకు ఈ పరీక్షలు నిర్వహించ బడుతాయని ఈ పరీక్షలకు వచ్చే అభ్యర్థులు అడ్మిట్ కార్డు ఇంటిమేషన్ లెటర్ అభ్యర్థి స్వీయ సంతకంతో కూడిన పార్ట్ 2 ధరఖాస్తు ఫ్రింట్ కమ్యూనిటి ఎక్స్ సర్వీస్ ఎన్ఓసి 24.1.2018 ప్రకారం ఏజెన్సీ సర్టిఫికేట్ల తీసుకరావల్సి వుటుంది. పోలీస్ కమిషనర్ ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థలకు పలు సూచనలు చేస్తూ మైదానానికి చేరుకున్న అభ్యర్థులకు పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం. జరుగుతోంది. ఇందు కోసం పరీక్షలు జరిగే మైదానంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యర్థులందరు నిఘా నిడలో వుంటారని మొదటగా అభ్యర్థులు ధ్రువ పత్రాల పరిశీలన అనంతరం బయోమెట్రిక్ వెరిఫికేషన్ ఉంటుంది కావున అభ్యర్థులు చేతీవేళ్లపై మెహందీ పచ్చబోట్లు లేకుండా జాగ్రత్త పడాలి. బయోమెట్రిక్ వెరిఫికేషన్ పూర్తియిన తరువాత ప్రతి అభ్యర్తికి డిజిటల్ ఆర్ఎఫ్ఐడీ రిస్ట్బ్యాండ్ వేస్తాం. అభ్యర్థి మైదానం విడే వరకు అది అతని శరీరంపై నే ఉటుంది.పరీక్షలు ముగిసిన అనంతరం అధికారి పర్యవేక్షణలోనే రిస్ట్బ్యాండ్ తొలగిస్తారు. పరీక్షలు జరిగే సమయంలో అభ్యర్థులు రిస్టె బ్యాండ్ తొలగించడంగాని డ్యామేజ్ చేయడం చేస్తే వారిని అనర్హులుగా ప్రకటించడం జరుగుతుంది. ఈ పరీక్షలు మహిళ అభ్యర్థులకు ఈనెల 10 వతేది నుండి 14 వరకు నిర్వహించ బడుతాయి. అభ్యర్థులు తన వెంట తీసుక వచ్చే విలువైన వస్తువులతో పాటు సెల్ఫోన్ల ఎలక్ట్రానిక్ పరికరాలు బ్యాగులు పరీక్ష కేంద్రంలోని అనుమతి లేదని సూచించారు.మైదానాన్ని పరిశీలించి వారిలలో అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్ ఏఆర్ అదనపు డిసిపిలు సంజీవ్ దయాకర్ ఆర్.ఐ నగేష్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ సూపరింటెండెంట్ తిరుపతి రెడ్డి తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



